


శివారెడ్డిగూడెంలో మొబైల్ ఏటీఎంను ప్రారంభిస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

గ్రామీణులు ఆర్థిక
స్వావలంబన సాధించాలి

- కలెక్టర్ అనితారామచంద్రన్
- శివారెడ్డిగూడెంలో మొబైల్ ఏటీఎం ప్రారంభం
- దత్తత తీసుకున్న కెనరా బ్యాంకుకు అభినందన

వివరాలు 20 లో...

epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి
భువనగిరి
మంగళవారం ● 29 ఆగస్టు 2017



20


సాంకేతికమక



ప్రభుత్వం అందజేసిన సాఫ్ట్‌వేర్ లేని ట్యాబ్‌తో గ్రామ రెవెన్యూ అధికారి



ఇంటర్‌నెట్ సదుపాయం లేని ట్యాబ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఏఎన్ఎం



(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

క్షేత్రస్థాయిలో సర్వే... ప్రభుత్వ పథకాలు.. లబ్ధిదారుల వివరాలు.. పౌర సేవల్లో పారదర్శకత.. కంప్యూటర్ మీటపైనే సమగ్ర సమాచారం అందుబాటుకు ప్రభుత్వం వివిధ శాఖల క్షేత్రస్థాయి సిబ్బందికి సమకూర్చిన ట్యాబ్‌లు అలంకారప్రాయమయ్యాయి. ఆయా శాఖలకు చెందిన పథకాల ప్రకారం ట్యాబ్‌లలో ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ ప్రకారం క్షేత్రస్థాయిలోని గణాంకాలను నమోదు చేయాల్సి ఉండగా.. ఒక శాఖలో అందుకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ అందకపోగా.. మరో శాఖలో సాఫ్ట్‌వేర్ ఉన్నప్పటికీ.. ఇంటర్‌నెట్, సిమ్‌కార్డులే అందలేదు. దీంతో ప్రభుత్వం ప్రతి పథకం ఇక పారదర్శకమేనంటూ ఆర్భాటంగా ఆయా శాఖలకు అందజేసిన ట్యాబ్ లు క్షేత్రస్థాయిలో చేతిలో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. పథకానికి అనుగుణంగా సరైన శిక్షణ, సాంకేతిక సదుపాయాలు అందించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం అమలుకాని పరిస్థితులు ఏర్పడ్డాయి..

- సాఫ్ట్‌వేర్ లేదు.. నెట్ కనెక్షన్లు లేవు..
- అలంకార ప్రాయంగా క్షేత్రస్థాయి సిబ్బంది ట్యాబ్‌లు
- నెరవేరని ఆన్‌లైన్ సమాచార లక్ష్యం
- రెవెన్యూ, వ్యవసాయ, వైద్య, ఆరోగ్య శాఖలకు ట్యాబ్‌ల పంపిణీ
- రెవెన్యూ శాఖకు సాఫ్ట్‌వేరే లేదు..
- వైద్య ఆరోగ్య శాఖలో ప్రాక్టీసుకే పరిమితం
- సమగ్ర రైతు సర్వే మాత్రమే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ

8



క్రీడల్

- క్రీడలకు ఆదరణేదీ..?!
- జిల్లాలో సగం పాఠశాలలకు మైదానాలే కరువు..
- ఉన్న చోటా.. మౌలిక వసతులు లేవు..
- 156 హైస్కూళ్లకు 60 మందే పీఈటీలు
- నీరుగారిపోతున్న క్రీడాకారులు



వర్షం వస్తే చెరువును తలపించే భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం

7



ఆపదలో అమ్మ భాష

- పాశ్చాత్య మోజులో మాతృ భాషకు తగ్గుతున్న ఆదరణ
- ఉమ్మడి జిల్లాలో 'పది'లో తెలుగులో తప్పిన విద్యార్థులు 616 మంది
- నేడు మాతృభాషా దినోత్సవం

స్ప్రెడ్‌లో...

భువనగిరిలో
కేంద్రీయ విద్యాలయం
నెల రోజుల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తి

20

రికార్డు స్థాయిలో
హుండీ ఆదాయం
27 రోజుల హుండీ ఆదాయం రూ.కోటి 93వేలు

20

ఉదయం సస్పెన్షన్..
సాయంత్రానికి రద్దు
ఆరుగురు ఆలయ ఉద్యోగుల సస్పెన్షన్
విధులకు హాజరు కాలేదని వేటు

3



సోషల్ మీడియా.. ఫ్రెండ్‌షిప్ బావుటా..

సోషల్ మీడియా నేడు అందరికీ ఇష్టమైన పదం. ఇది దూరమైన స్నేహాలను దగ్గర చేస్తుంది. దగ్గరైన బంధాలను పటిష్టం చేస్తూ ముందుకు తీసుకువెళుతుంది. పాత స్నేహాలతో పాటు కొత్త స్నేహాలను చిగురింపజేస్తూ ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇంటర్ బ్యాచ్, డిగ్రీ బ్యాచ్, కాలేజీ ఫ్రెండ్స్, స్టూడెంట్స్ బ్యాచ్ తదితర పేర్లతో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుంటున్నారు. తమ స్నేహాలను తిరిగి చిగురింపజేసుకుంటున్నారు.

- బీబీనగర్



- **వాట్సాప్.. ఫేస్‌బుక్.. ఇన్‌స్ట్రాగమ్**
- **వేదికలుగా చిగురిస్తున్న స్నేహాలు**



ప్రస్తుత సాంకేతిక యుగంలో వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగమ్‌లు సరికొత్త స్నేహానికి వేదికలుగా మారాయి. పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అవకాశం కల్పిస్తున్నాయి. చాలా రోజులుగా ఆచూకీలేని చిన్ననాటి స్నేహితుడి పేరును ఫేస్‌బుక్ సర్చ్‌కాలంలో టైప్ చేస్తే.. అతడికి ఫేస్‌బుక్‌లో అకౌంట్ ఉంటే ఇట్టే ఆచూకీ లభిస్తోంది. దూరమైన స్నేహితుడిని దగ్గర చేస్తుంది. నిద్ర లేచింది మొదలు నిద్రపోయే వరకు స్నేహితుల మధ్య ఎన్నో కబుర్లకు సోషల్ మీడియా వేదికగా మారింది. సోషల్ నెట్‌వర్కు ద్వారా స్నేహ బంధాన్ని మరింత విస్తృతం చేస్తున్నారు. వాట్సాప్‌లో తమకు ఇష్టమైన గ్రూపులు ఏర్పాటు చేసుకుని నిత్యం పలుకరించుకుంటున్నారు.

ఎప్పటికప్పుడు తమ అనుభవాలు, ఆనందాలు పంచుకుంటున్నారు. ఫొటోలు, వీడియోలు షేర్ చేసుకుంటున్నారు. శుభకార్యాలు, విందులు, వినోదాలకు ఇదే వేదికల ద్వారా ఆహ్వానించుకుంటున్నారు. అలాగే ఎవరికైన ఆపద వచ్చినా అందరు కలిసి స్నేహ హస్తాన్ని అందిస్తు స్నేహం విలువ పెంచుతున్నారు. ఇటీవల స్నేహితులంతా గెట్‌టూగెదర్ పెట్టుకుంటూ తమ కుటుంబాలతో సహా హాజరవుతూ తమ పాత తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు.

ఫ్రెండ్స్ గ్రూప్‌లు ఏర్పాటు..



పాత స్నేహితులందరం ఫ్రెండ్స్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకున్నాం. చదువుకునే రోజుల్లో కలిసి తిరిగిన స్నేహితులంతా వివిధ కారణాలతో దూర ప్రాంతాల్లో ఉన్నారు. మేమందరం నేడు సోషల్ నెట్‌వర్క్‌తో చాలా దగ్గరయ్యాం. నిత్యం పలుకరించుకుంటూ గ్రూప్ చాటింగ్‌ల ద్వారా స్నేహాన్ని మరింత విస్తరించుకుంటున్నాం.

- ఎం. శ్రీనివాస్, ఫొటోగ్రాఫర్

వాట్సాప్‌తో నిత్యం పలుకరింపులు...



టెన్త్ బ్యాచ్, ఇంటర్ బ్యాచ్, బీటెక్ బ్యాచ్ ఇలా స్నేహితులంతా సోషల్ నెట్‌వర్క్ ద్వారా దగ్గరవుతున్నారు. ఏదో చిన్న కారణంతో విడిపోయిన బంధాలు తిరిగి కలవడంలో ఆ ఆనందమే వేరు. స్నేహితులకు ఏదో ఒక సందర్భంలో కలుస్తూనే ఉన్నాం. నిత్యం వాట్సాప్‌లలో పలుకరించుకుంటున్నాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటున్నాం. ఇతర స్నేహితులు, వారేం చేస్తున్నారన్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు అవకాశం ఉంటే వారిని పలుకరించడానికి సోషల్ నెట్‌వర్క్ ఎంతో ఉపయోగపడుతుంది.

- కే.ప్రణయ, ఎంబీఏ విద్యార్థి

జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నాం..



ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా పాత స్నేహితులందరూ కలుస్తున్నారు. దీంతో ఆ మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ ఎంజాయ్ చేస్తున్నాం. తీరిక సమయంలో చాటింగ్ చేసుకుంటున్నాం. ఫోటోలను షేర్ చేసుకుంటూ ఆ స్వీట్ మెమోరీస్‌ను గుర్తు చేసుకుంటున్నాం. స్నేహం మరింత పటిష్టం అయ్యేలా అన్ని విషయాలను పంచుకుంటున్నాం.

- బి.మౌనిక, ఎంఎస్ విద్యార్థి





ప్రజావాణికి వినతుల వెల్లువ

వినతులు స్వీకరించిన జేసీ రవినాయక్

భువనగిరి కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు జేసీ రవినాయక్‌కు వినతిపత్రాలు అందించారు. ఫిర్యాదుల్లో ఎక్కువగా భూ సంబంధ, ఉపాధి కల్పించాలని, బ్యాంకు రుణాలకు సంబంధించినవి ఉన్నాయి. ఆయన వెంట డీఆర్‌వో రావుల మహేందర్ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎంపీపీ, సీడీపీవోపై చర్యలు తీసుకోవాలి..

తుర్కపల్లి మండలం మాదాపూర్ సెక్టార్‌లో అంగన్‌వాడీ, సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సూరాబాయిని వేధించిన ఎంపీపీ, సీడీపీవోపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలి.

- డి.గణేష్‌నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు

30ఏళ్లుగా చేస్తున్న వేతనం ఇప్పించండి..



బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 30ఏళ్లుగా స్వీపర్‌గా పని చేస్తున్నా. కలెక్టర్ జోక్యం చేసుకుని వేతనం ఇప్పించి ఉద్యోగ భద్రత కల్పించాలి.

- కారింగుల పుష్ప, బీబీనగర్

బీసీ కార్పొరేషన్ రుణం ఇప్పించండి...



ఐటీఐ పూర్తి చేశా. ఐస్‌ప్లాంట్ పెట్టాలనుకుంటున్నా. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం ఇప్పించి ఆదుకోండి.

- పాలెం వెంకటేశం, ఎల్లగిరి(గ్రా), చౌటుప్పల్ (మం)

తైక్వాండో పోటీల్లో భువనగిరి విద్యార్థుల ప్రతిభ

భువనగిరి టౌన్ : ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో భువనగిరి విద్యార్థులు ప్రతిభ చూపి పలు పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన విజ్ఞాన్ కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు కె.ప్రత్యూష, ఉదయశ్రీ, జి.అక్షర, జి.అక్షిత్, ఎం.కీర్తన, ఎన్.ప్రఫుల్‌రెడ్డి, ఎ.రాంచరణ్‌ను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి సోమవారం అభినందించారు. అదేవిధంగా జీనియస్ హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు.

200 ఏళ్ల నాటి అభయాంజనేయ స్వామి





బొమ్మలరామారం: మండల కేంద్రంలో గల కొలువుదీరిన అభయాంజనేయ స్వామి భక్తుల కోరికలు తీర్చే దేవుడిగా విరాజిల్లుతున్నాడు. ప్రతి మంగళ, శనివారాల్లో గ్రామస్థులు స్వామి వారికి ఆకు పూజలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సుమారు 200 ఏళ్ల క్రితం గ్రామంలోని పూర్వికులు గ్రామంలో హనుమాన్ విగ్రహాన్ని గుర్తించి చిన్నపాటి ఆలయాన్ని నిర్మించారు.

నాటి నుంచి నేటి వరకు ఆలయంలో గ్రామస్థులు పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా కొన్నేళ్ల క్రితం గ్రామస్థులు రూ.50 లక్షల వ్యయంతో ఆలయాన్ని పునర్నించారు. ప్రతిఏటా శ్రీరామనవమి, హనుమాన్ జయంతిని గ్రామస్థులు ఈ దేవాలయంలో వైభవంగా నిర్వహిస్తారు.

ఏళ్లు గడిచినా పర్మినెంట్‌కు నోచుకోని కారోబార్‌లు



బొమ్మలరామారం: గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కారోబార్‌లు చాలీచాలని జీతాలతో అవస్థ పడుతున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా పర్మినెంట్‌కు నోచుకలేక పోతున్నారు. జిల్లా వ్యాప్తంగా 420 కారోబార్‌లు ఉన్నారు. సర్పంచ్‌లకు కార్యదర్శులకు చేదోడువాదోడుగా ఉంటూ నల్లా బిల్లు, ఇంటి బిల్లుతో పాటు రకాల పన్నుల వసూలులో తమ వంతు చేయూతనందిస్తున్నారు.

ఈ కారోబార్‌ల్లో గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడక ముందు నుంచి పట్వారీల వద్ద పని చేసిన వారు కూడా ఉన్నారు. రోజంతా గ్రామ పంచాయతీలో పని చేసినా రోజుకు కనీసం రూ.200ల వేతనం కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోజులకు 200 రూపాయలు కూడా రావడం లేదని తెలుపుతున్నారు. కనీసం రూ.15 వేల రూపాయల వేతనం అందించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో కారోబార్‌గా పని చేస్తున్న మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి. కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.15 వేల రూపాయల వేతనం అందించాలి. కారోబార్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

- పండుగ వేణు, గ్రామ పంచాయతీ కారోబార్, బొమ్మలరామారం

జోరుగా ఇసుక వ్యాపారం

- చెట్ల మాటున ఇసుక డంపులు
- రాత్రివేళ లారీల్లో హైదరాబాద్‌కు తరలింపు

మోత్కూరు: మోత్కూరు మండలం నుంచి ఇసుక అక్రమ రవాణ జోరుగా సాగుతోంది. ట్రాక్టర్లు ఉన్న వ్యక్తులు కొందరు మూసీవాగు నుంచి రాత్రివేళల్లో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో తెచ్చి చెట్లమాటున కంచెల్లో కుప్పలుగా పోస్తున్నారు. ఎక్స్‌కవేటర్ సహాయంతో లారీల్లోకి ఎత్తి హైదరాబాద్ తదితర పట్టణ ప్రాంతా లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అయినా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.


అనాజిపురం గ్రామ శివారులో కంచెలో ఉన్న ఇసుక డంప్

అనాజిపురంలో ఇసుక డంపులు

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని ఇసుక వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. మోత్కూరు మండలంలో ఇసుక తరలింపుపై నిషేధం ఉంది. ఇళ్లకు గాని, ఇతర ప్రభుత్వ పనులకు గాని ఇసుక తీసుకెళ్లాలంటే తహసీల్దార్ అనుమతితో మాత్రమే తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇవేవి పట్టించుకోకుండా అనాజిపురం పక్క గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ట్రాక్టర్లలో రోజూ రాత్రివేళ మూసీవాగు నుంచి ఇసుక తెచ్చి అనాజిపురం గ్రామ శివారులో వలిగొండ-తొర్రూర్ రోడ్డుకు బుజిలాపురం వెళ్లే దారిలో ఏనుగ మల్లయ్య కంచెలో ఇసుక కుప్పలు పోస్తున్నారు. ఒకట్రెండు లారీలకు సరిపోయేంత ఇసుక డంప్ కాగానే రెండు రోజులకోసారి రాత్రివేళ ఎక్స్‌కవేటర్‌తో లారీలకు ఎత్తి హైదరాబాద్ తదితర పట్టణ ప్రాంతాలకు తరలించి అమ్ముకుంటున్నారు. సుమారు నెల రోజులుగా ఈ చీకటి(ఇసుక) వ్యాపారం మూడు తట్టలు... ఆరు ట్రాక్టర్లు అన్న చందంగా జోరుగా సాగుతున్నది.

ఖర్చు రూ.500... ఆదాయం రూ.2500

స్వంత ట్రాక్టర్ ఉన్న వ్యక్తి ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తెచ్చి లారీలకు ఎత్తి అమ్ముకున్నట్లయితే సుమారు రూ.2500 మిగులుతున్నట్టు తెలుస్తోంది. ఇసుక ట్రాక్టర్ నింపిన లేబర్‌కు రూ.300, డీజిల్‌కు రూ.200 ఖర్చవుతుంది. హైదరాబాద్‌లో ఇసుక టన్ను రూ.1600 అమ్ముడుపోతోంది. ఒక ట్రాక్టర్‌లో కనీసం మూడు టన్నుల ఇసుక వస్తుంది. మూడు టన్నులకు రూ.4800 వస్తాయి. అందులోంచి లారీ కిరాయి, బ్రోకర్ కమిషన్, ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్ లేబర్ తదితర ఖర్చులు రూ.2300 పోయినప్పటికీ రూ.2500 మిగులుతాయంటున్నారు. ఈ అక్రమ రవాణాను అరికట్ట నట్టయితే మూసీ, బిక్కేరు వాగు వెంట ఉన్న ఇతర గ్రామాలకు కూడా పాకే ప్రమాదమున్నందున, అక్రమ డంపులు ఏర్పాటు చేసి ఇసుకను హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బానిస విద్యావిధానాన్ని రద్దు చేయాలి

అడ్డగూడూరు: బ్రిటీష్ పాలనలో ప్రవేశపెట్టిన బానిస విద్యావిధానాన్నే నేటికి మన పాలకులు కొనసాగిస్తున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు కందుకూరి పరశురాం విమర్శించారు. సోమవారం అడ్డగూడూరులో నిర్వహించిన పీడీఎస్‌యూ మండల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. బానిస విద్యావిధానానికి స్వస్తి పలికి శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలని, అందుకోసం విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం పీడీఎస్‌యూ మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా కె.సాగర్, కార్యదర్శిగా సిహెచ్.మహేష్, ఉపాధ్యక్షుడిగా వరుణ్‌తేజ, సహాయ కార్యదర్శిగా అనిల్‌కుమార్, కోశాధికారిగా జె.మధు, సభ్యులుగా ఎ.మధు, ప్రవీణ్, కమలాకర్, శాంతికుమార్ ఎన్నికయ్యారు.

‘రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి’

అడ్డగూడూరు: మూడేళ్లుగా డీఎస్సీ కోసం ఎదురు చూస్తూ పస్తులతో మృతి చెందిన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన నిరుద్యోగి మన్నెపు రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం అడ్డగూడూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగులు, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సీని ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు శీల కుమార్, అవిలిమల్లు, వెంకన్న, బక్కయ్య, యాకన్న ఉన్నారు.

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి: ఇమానియేల్


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

అడ్డగూడూరు: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల ఇమానియేల్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దిమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ నేడు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, నాగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఉదయం సస్పెన్షన్ ఉత్తర్వులు.. సాయంత్రానికి రద్దు

- ఆరుగురు ఆలయ ఉద్యోగుల సస్పెన్షన్
- విధులకు హాజరు కాలేదని వేటు

యాదాద్రి (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఉద్యోగులు ఆరుగురుని సోమవారం ఉదయం సస్పెన్షన్ చేసిన కార్యనిర్వహణాధికారి సాయంత్రానికి రద్దు చేశారు. ఆలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత స్వామి వారిని దర్శించుకున్న సందర్భంగా ఆమెకు ఆశీర్వచన విధులకు గైర్హాజరు కారణంగా ఐదుగురు వేదపడింతులు, ఒక ఆలయ పర్యవేక్షకుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఆలయ ఈవో సాయంత్రం ఆలయ ఉద్యోగుల ఒత్తిడి మేరకు ఉత్తర్వులను రద్దు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఆదివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సందర్శించారు. ఆదివారం స్వామివారి జన్మనక్షత్రం స్వాతి కావడంతో వేకువజామునే ఆలయ వేదపండితులు ఐదుగురు విధులకు హాజరయ్యారు. అయితే ఆలయానికి ప్రభుత్వ విప్ వస్తున్నారనే సరైన సమాచారం లేకపోవడంతో వేదపండితులు ఆమె దర్శనం అనంతరం వేదపారాయణాలతో ఆశీర్వచనానికి అందుబాటులో లేరు. దీంతో ఆలయ ఈవో ఎన్.గీత ఐదుగురు వేదపండితులు, విధి నిర్వహణలో ఉన్న పర్యవేక్షకుడిని సస్పెండ్ చేస్తూ సోమవారం ఉదయమే ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సమాచార లోపంతో జరిగిన చిన్న తప్పిదానికి సస్పెన్షన్ ఉత్తర్వులు సరికాదని ఆలయ ఉద్యోగ సంఘ ప్రతినిధులు ఈవోపై ఒత్తిడి తేవడంతో సాయంత్రం సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేసి ఆరుగురిని రీ- ఇన్‌స్ట్యూట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ధర్మారం కాల్వ పనులు పూర్తి చేయాలని ధర్నా


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మోత్కూరు: మండలానికి సాగు నీరు అందించే బునాది గాని కాల్వ రెండోదశ ధర్మారం కాల్వ తవ్వకాన్ని చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం నాగార్జున రెడ్డి, మండల అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ ధర్మారం కాల్వ పనులు చేపట్టి పుష్కరకాలం గడిచినా పనులు పూర్తి కాలేదని, కాల్వ తవ్వకంలో భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందలేదని విమర్శించారు. అక్కడక్కడ కొంతదూరం కాల్వలు తవ్వి వదలడంతో వర్షాలు కురిసినప్పుడు కాల్వలోంచి వర్షపు నీరు రైతుల పంట భూములపై నుంచి వెళ్లి పంటలు దెబ్బతింటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వపనులు చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని, కాల్వకు భూమి కోల్పోయిన రైతులకు మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ జి.దశరథకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు జితేందర్‌రెడ్డి, కె.కృష్ణ, ఎస్.మనోహర్, చిందం శ్రీనివాస్, మన్నె పాండు, లక్ష్మీనర్సింహారెడ్డి, ఎన్.మాసిరెడ్డి, కె.యాదయ్య, జి.మల్లయ్య, ఎస్.నర్సయ్య, శంబయ్య, సాయిలు, సోమయ్య, రాములు, మల్లేష్, మధు, యాదగిరి, ఆంజనేయులు, యాదమ్మ పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి


క్రాంతికుమార్‌రెడ్డి

మోత్కూరు: రెడ్డి జాగృతి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా తనను రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి నియమించారని మోత్కూరు పట్టణానికి చెందిన కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రైలు కింద పడి యువకుడి మృతి

భువనగిరి క్రైం: రైలు కింద పడి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన భువనగిరి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన చిన్నగారి భాస్కర్ (23) వృత్తిరిత్యా ఆటో డ్రైవర్. అతడు సోమవారం ఎస్టీ హసల్ సమీపంలో గల రైలు పట్టాలపై మృతి చెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ జి. ఎల్లయ్య తెలిపారు.

మెకానిక్ ఆత్మహత్యాయత్నం

వలిగొండ: యాసిడ్ తాగి బైక్ మెకానిక్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం... మండల పరిధిలోని అర్రూర్ గ్రామానికి చెందిన కుర్మ యాదగిరి అల్లుడు కంచి యాదగిరి (45) అదే గ్రామంలో బైక్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం భార్య రేణుకతో గొడవ పడి ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం 108 సిబ్బంది భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

విద్యుదాఘాతంతో గేదె మృతి

రాజాపేట: మండలంలోని పాముకుంట గ్రామ శివారులో విద్యుదాఘాతంతో సోమవారం గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన జంగ శ్రీరాములు తన వ్యవసాయ బావివద్ద పశువులను మేపుతుండగా ప్రమాదం జరిగింది. గేదె విలువ సుమారు రూ. 40వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

ట్రాఫిక్ పోలీసులపై వాహనదారుల ఆగ్రహం



యాదాద్రి రూరల్ : ట్రాఫిక్ నిబంధనల పేరుతో పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు వాహన చోదకులు ఆం దోళన వ్యక్తంచేశారు. సోమవారం వారు పోలీసులను ప్రతిఘటించారు. పట్టణ ప్రజలు వివిధ పనుల నిమిత్తం పలుచోట్లకు వెళ్లాల్సి ఉంటుందని అలాంటి వారిపై ఏదో ఒక సాకుతో జరిమానాలు విధించడం సరికాదని పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఐ నాగేశ్వర్‌రావుకు అందించారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

ఆలేరు : నవ భారత్ నిర్మాణ్‌లో భాగంగా కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల స్థాయి జిల్లా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. 70సంవత్సరాల భారత స్వాతంత్ర్యం -ప్రగతి -పరిశీలన అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలకు చెందిన 45మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేస్తారని ప్రచార కార్యక్రమం అధికారి కోటేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.విజయ్‌భాస్కర్‌రావు, కె.శ్రీశైలం, లెక్చరర్లు డాక్టర్ జే.భవాని, ప్రభాకర్, విజయేందర్, రేణుక, సుమలత, పీఎస్ రజనితో పాటు ప్రైవేటు కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లు రమేశ్, అయ్యప్ప పలువురు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక రేపు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక బుధవారం నిర్వహించనున్నట్లు ఎంఈవో వనం రాజారాములు తెలిపారు. మండలంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి గాను అండర్-14, 17విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి మండలస్థాయి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో మండల పరిధిలోని అన్ని పాఠశాలల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

బొమ్మలరామారం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వీఆర్‌వోల సంఘం మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ నిర్వహించిన ధర్నాకు మద్దతుగా మండల వీఆర్‌వోలు సామూహికంగా సెలవు పెట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొంటున్నామన్నారు.

రెవెన్యూ సదస్సులు

తుర్కపల్లి : మండలంలోని వీరారెడ్డిపల్లి, గంధమల్ల తదితర గ్రామాల్లో అధికారులు సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా చనిపోయిన పట్టాదారుల యొక్క భూములకు సంబంధించి వారి వారసుల పేర ఫౌతీలు అమలుచేసి పట్టాలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగలక్ష్మి, ఆర్ఐ వెంకటరెడ్డి, వీఆర్వోలు రామలింగయ్య, బాలనర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

772మంది విద్యార్థులకు టీకాలు

మోటకొండూర్ : మండల పరిధిలోని కాటెపల్లి, అమ్మనబోలు గ్రామాల్లో సోమవారం మీజిల్స్ రూబెల్లా క్యాంప్ నిర్వహించి 772 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, హెచ్ఈవో ప్రవీణ్‌కుమార్, దేవావర, ఉపాధ్యాయులు గోపిరాజు, మధుసూదన్, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం పాల్గొన్నారు.

ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

మోటకొండూర్ : జిల్లాకేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న టీ-మాస్ ఫోరం ఆవిర్భావ సభకు ప్రతిఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురపంగ శివలింగం కోరారు. మండలంలోని చందేపల్లి గ్రామంలో సోమవారం ఆవిర్భావ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు, సీఐటీయూ మండల కార్యదర్శి ఆంజనేయులు, యాదగిరి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సమావేశం

ఆలేరు : కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార విభాగం ఆధ్వర్యంలో ఆలేరులోని లక్ష్మీ గార్డెన్‌లో బుధవారం నవభారత్ నిర్మాణ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగాం అధికారి కోటేశ్వర్‌రావు తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ప్రభుత్వ విప్ సునీత, కలెక్టర్ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నట్లు తెలిపారు.

ఐటీఐ భవనం పూర్తయ్యేదెప్పుడో..?

- నిధుల లేమితో నిలిచిపోయిన పనులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



అసంపూర్తిగా నిలిచిపోయిన భవనం

(ఆలేరు)

మండల కేంద్రంలో రెండేళ్ల క్రితం చేపట్టిన ప్రభుత్వ ఐటీఐ భవన సముదాయ పనులు నేటికీ పూర్తికి నోచుకోలేదు. నిధుల లేమితో పనులు నిలిచి ఏడాది కావస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంపై విద్యార్థుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. సొంత భవన పనులు అసంపూర్తిగా ఉండిపోవడంతో నేటికీ ఐటీఐ తరగతులను అద్దె భవనంలోనే నిర్వహిస్తుండడంతో తిప్పలు తప్పట్లేదు. పట్టణానికి 2008లో ప్రభుత్వ ఐటీఐ కళాశాల మంజూరు కాగా అధికారులు సొంత భవనం లేక అద్దె భవనంలో కళాశాల తరగతులను ప్రారంభించారు. సొంత భవనం ఏర్పాటుకు గాను పట్టణంలోని ప్రభుత్వ భూమి 1026 సర్వే నెంబర్‌లో 15ఎకరాల భూమిని కేటాయించారు. అనంతర కాలంలో సొంత భవన ఏర్పాటుకు ప్రభుత్వం 2015లో రూ.2.30లక్షలు మంజూరు చేయగా కాంట్రాక్టు పొందిన గుత్తేదారు అదే సంవత్సరం జూన్‌లో పనులు ప్రారంభించారు. మంజూరైన నిధులతో కాంట్రాక్టర్ అడ్మినిస్ట్రేషన్, ల్యాబ్, కంప్యూటర్ భవనం, మూడు వర్క్‌షాపు భవనాల పనులు చేప ట్టారు. అందులో కొన్ని భవనాలు మాత్రమే పూర్తి చేసిన కాంట్రాక్టర్ షెడ్డు భవనాల పనులు అసంపూర్తిగా వదిలేశాడు. సుమారు ఏడాదిగా పనులు నిలిచిపోయినా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతినెలా అద్దె భవనానికి వేల రూపాయలు చెల్లిస్తున్న అధికారులు ప్రభుత్వ భవనాల పూర్తికి ఎందుకు శ్రద్ధ చూపట్లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.

అదనపు నిధులు మంజూరు చేయాలి

ఐటీఐ భవన సముదాయ పనులు పూర్తికి సంబంధిత అధికారులు అదనపు నిధులు మంజూరు చేయాలి. ఏళ్లు గడిచినా భవన సముదాయ పనులు పూర్తి కాక ఐటీఐ తరగతులను అద్దె భవనంలోనే కొనసాగించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పనుల పూర్తికి శ్రద్ధ చూపాలి. వచ్చే విద్యాసంవత్సరం నాటికైనా విద్యార్థులకు భవనం వినియోగంలోకి తేవాలి.

– చెన్న రాజేశ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు

రైతులకు సీఎం ఆపద్బాంధవుడు : సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీత

యాదాద్రి రూరల్ : సీఎం కేసీఆర్ రైతులకు ఆపద్బాంధవుడని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. గుట్టలోని ఆమె నివాసంలో సోమవారం నియోజకవర్గ స్థాయి వ్యవసాయ అధికారులతో రైతుల సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంతమంది రైతులను గుర్తించారన్నారు. ఎకరానికి రూ.4వేల చొప్పున ప్రవేశపెట్టిన పథకానికి అర్హులు ఎంతమంది ఉన్నారని, రైతులకు బ్యాంకుల ద్వారా రుణం పొందడానికి ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు ఎట్టి పరిస్థితిలో అన్యాయం జరుగకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి హరినాథ్‌బాబు, ఆలేరు, యాదగిరిగుట్ట ఏడీఏలు సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, 8మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రాజాపేట : గంధమల్ల రిజర్వాయర్‌తో నియోజకవర్గంలోని బీడు భూములన్నీ సస్యశ్యామలం అవుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పేదల కోసం సీఎం కేసీఆర్ పలు పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని పేర్కొన్నారు. గంధమల్లతో సాగు, తాగునీటి సమస్య తీరుతుందన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులకు ఈ-పాస్ పుస్తకాలు అందిస్తుందన్నారు. కార్యకర్తలంతా సమన్వయంతో సమిష్టిగా పని చేయాలన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కంచెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరికొప్పుల వెంకటేష్, ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుమలత, నాయకులు వెంకట్రాంరెడ్డి, శ్యామకూర గోపాల్, రెడ్డబోయిన రాజు, కృష్ణ, ఉపేందర్, శ్రీను పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సమాజ సేవ చేయాలి

ప్రతిఒక్కరూ సమాజ సేవపై దృష్టి సారించి తమకు తోచిన విధంగా సాయపడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నోట్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత సేవాశ్రమ సంఘం సభ్యుడు మునీశ్వర్ ఆనందస్వామి మాట్లాడుతూ ప్రతిఒక్క జిల్లాలో 20వేల నోట్‌బుక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య స్మశాన వాటికకు నిధులు మంజూరు చేయాలని, ఎంఆర్‌పీలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ వేర్వేరుగా ఎమ్మెల్యే సునీతకు వినతిపత్రాలు అందించారు.



జేసీకి వినతిపత్రం అందిస్తున్న మండల సర్పంచ్ లు

స్టాంప్ డ్యూటీ బకాయిలు విడుదల చేయాలి

తుర్కపల్లి : గత కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీలకు రావాల్సిన రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ బకాయిలను చెల్లించాలని కోరుతూ మండల సర్పంచ్‌లు సోమవారం జేసీ రవినాయక్‌కు వినతిపత్రం అందించారు. స్టాంప్ డ్యూటీ బకాయిలు పంచాయతీలకు సకాలంలో చెల్లించకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ధారావత్ హరినాయక్, సర్పంచ్‌లు గోనె ప్రకాష్, అనుముల వెంకటరెడ్డి, గోనె కృష్ణ ఉన్నారు.

స్వీట్ల పంపిణీ

ఆలేరు : ఏపీలోని నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించడంపై పట్టణంలో ఆ పార్టీ కార్యకర్తలు సోమవారం ఆనందోత్సహాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీతో పాటు పట్టణంలోని రైల్వే గేటు చౌరస్తాలో బాణాసంచాలు కాల్చారు. జై తెలుగుదేశం జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, ఎండీ.సలీం, ఎం.సాంబిరెడ్డి, సిద్ధులు, శ్రీనివాస్, జిల్లా నాయకులు ఆర్.రాములు, ఆలేటి మల్లేశం, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యాదపాక దానయ్య, నాయకులు జూకంటి ఉప్పలయ్య, వి.వెంకటేష్, సంతోష్, ఆంజనేయులు, కందుల బాబు, వెంకటయ్య పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట40, చిక్కుడు36, క్యాప్సికం48, మిర్చి(సన్న)28, మిర్చి(దొడ్డు)40, క్యారెట్40, క్యాబేజీ28, బెండ30, దొండ32, చామగడ్డ32, బీర28, కాకర36, ఆలుగడ్డ20, వంకాయ30, బీట్‌రూట్30, గోకర28, బీన్స్30, ఉల్లిగడ్డలు తెల్లవి-26, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

ajbngpc@gmail.com

సీపీఎస్ విధానం రద్దు చేయాలని ధర్నా

భువనగిరి కలెక్టరేట్ : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు రవివర్ధన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూషపాక రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల కుటుంబాల భద్రతను ఆగమ్యగోచరం చేస్తున్న సీపీఎస్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు కిష్టయ్య, సత్యం, రమేష్, భాస్కర్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లావణ్య



సమస్యలపై నిలదీస్తున్న కౌన్సిలర్ సువర్ణ

- సమస్యలపై నిలదీసిన కౌన్సిలర్లు
- పనుల అలసత్వంపై ఆగ్రహం

భువనగిరి టౌన్ : పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యంపై కౌన్సిలర్ల నిలదీతతో మునిసిపల్ సమావేశం హోరెత్తింది. చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నాలుగు అజెండా అంశాలను ఆమోదించినప్పటికీ ఇతర అంశాలపై సమావేశంలో గందరగోళం నెలకొన్నది. ఎల్ఈడీ లైట్ల బిగింపును అర్థాంతరంగా నిలిపివేయడంపై బీజేపీకి చెందిన చందా మహేందర్ గుప్త, వేముల భాగ్యవతి, సీపీఎం, టీడీపీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, తాడూరి భిక్షపతి అధికారులను నిలదీశారు. ఎల్ఈడీ లైట్ల బిగింపు పూర్తి చేయకపోవడం, పాత లైట్లను పునరుద్ధరించక పోతుండడంతో పట్టణంలో అంధకారం నెలకొందన్నారు. పండుగల ఏర్పాట్ల పేరిట మునిసిపాలిటీ లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రజలు మాత్రం చీకటిలోనే పండుగలు జరుపుకోవాల్సి వస్తుందని విమర్శించారు. కమిషనర్ వేణుగోపాల్ స్పందిస్తూ స్టాక్ కొరత కారణంగా నిలిచిన ఎల్ఈడీ లైట్ల బిగింపును త్వరలో పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ పోతంశెట్టి మంజుల, యాట భారతమ్మ, తాడెం లావణ్య, పిట్టల సునీత మాట్లాడుతూ అభివృద్ధి జాప్యం, అవినీతితో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని, ఆదాయ వ్యయ పట్టికలో అసమానతలు ఉన్నాయని ఇందుకు ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. బీజేపీకి చెందిన పట్నం రోజ, సీహెచ్.సువర్ణ మాట్లాడుతూ తమ వార్డుల్లో శిథిల భవనాలతో ప్రజలకు ముప్పు పొంచి ఉందని, తొలగించమని అధికారులకు పలుమార్లు తెలిపినా స్పందన కరువైందన్నారు. అదే పార్టీకి చెందిన వెల్దుర్తి రఘునాథ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. టీఆర్ఎస్ సభ్యుడు ఎండీ.ఫతేమహ్మద్, స్వతంత్ర్య సభ్యుడు నువ్వుల ప్రసన్న, కె.లతాశ్రీ మాట్లాడుతూ పట్టణంలో కోతులు, పందులు, వీధి కుక్కల సంచారం పెరిగి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 19వ వార్డులో ప్రధాన మురికి కాల్వ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పాలక పక్షానికి చెందిన పోలిశెట్టి అనిల్‌కుమార్, ఎండీ.లాయక్ అహ్మద్ తదితరులు మాట్లాడుతూ విపక్షాలు అసత్య ఆరోపణలు మానుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. రూపాయి నల్లా కనెక్షన్ మంజూరులో నెలకొన్న ఆలస్యం, చెత్త సేకరణ ప్రైవేటీకరణ ప్రయత్నాలపై పలువురు సభ్యులు నిలదీశారు. అధికారులు తమ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ తదితర అధికారులు మాట్లాడుతూ పట్టణ వాసులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతోనే ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికి రూపాయి నల్లా కనెక్షన్‌లు ఇస్తామని అన్నారు. సమావేశంలో వైస్‌చైర్మన్ బర్రె మహాలక్ష్మీ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

వీధిదీపాలను పరిశీలించిన చైర్‌పర్సన్, కమిషనర్

భువనగిరి టౌన్ : మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి ద్విచక్రవాహనాలపై సోమవారం రాత్రి పట్టణంలో తిరుగుతూ వీధిలైట్లను పరిశీలించారు. మరో వారం రోజుల్లో గణేష్ నిమజ్జనం ఉన్న నేపథ్యంలో వీధి దీపాల పనితీరును పరిశీలించారు. గణేష్ శోభయాత్రకు ఆటంకం కలుగకుండా నూతన వీధిదీపాలను బిగిస్తామని తెలిపారు. అయితే అదే రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో వీధి దీపాల నిర్వహణపై జరిగిన రాద్ధాంతం కారణంగా స్వయంగా పరిశీలించేందుకు చైర్‌పర్సన్, కమిషనర్ పర్యటించినట్లు తెలిసింది.



బైక్‌లపై పర్యటిస్తున్న చైర్‌పర్సన్ , కమిషనర్

త్వరలో ప్రతిపాదిత పనులన్ని పూర్తి

పట్టనాభివృద్ధికి ప్రతిపాధించిన పనులన్నీ త్వరలో పూర్తి చేస్తామని మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అన్నారు. సోమవారం 19, 22 వార్డుల్లో పర్యటించి పేరుకుపోయిన సమస్యలను పరిశీలించారు. మొక్కలు నాటారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు పూర్తి చేయాలని అన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బర్రె మహాలక్ష్మి, కౌన్సిలర్ జగన్మోహన్‌రెడ్డి, డీఈ పట్టాభి, ఏఈ రాజీవరెడ్డి, ఇరిగేషన్ ఏఈ వెంకటేశం, సుర్వి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పాల ధరను పెంచి ఆర్థిక పరిపుష్ఠిని పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న వనబోలు శ్రీనివాస్‌రెడ్డి

భువనగిరి రూరల్ : దశాబ్దకాలంగా గిట్టుబాటు ధర లేక పాల ఉత్పత్తిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పాల సొసైటీ చైర్మన్, గుట్ట పీఏసీఎస్ చైర్మన్ వనబోలు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భువనగిరి శివారలో గల గ్రీన్‌ల్యాండ్స్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా పరిధిలోని పాల సొసైటీ చైర్మన్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విజయ డెయిరీ లీటర్‌కు రూ.4 ప్రోత్సాహాకాన్ని అందిస్తుందని, నార్మాక్స్ రూ.4 ప్రోత్సాహాకాన్ని పాడి రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో విజయ డెయిరీ పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయకుండా 1995 మ్యాక్స్ చట్టం ద్వారా కొనసాగుతున్న పాల సంఘాలను పరిరక్షించాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో పాడి రైతులకు అమలు చేస్తున్న సేవలను మదర్ డెయిరీ పాల సంఘాల ద్వారా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పాడిరైతుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 31న భువనగిరి పాల శీతలీకరణ కేంద్రం నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పాల సంఘం చైర్మన్లు కాయితి వెంకట్‌రెడ్డి, పడమటి పావని, కస్తూరి పాండు, బలరాంరెడ్డి, సోమిరెడ్డి, మనోహర్ రెడ్డి, సోమయ్య, భాస్కర్‌రెడ్డి, అయిలయ్య ఉన్నారు.

1104 విద్యుత్ ఉద్యోగుల బైక్ ర్యాలీ

బీబీనగర్ : మండల కేంద్రంలో సెప్టెంబర్ 8న నిర్వహించనున్న యూనియన్ ఎన్నికల్లో విజయాన్ని ఆకాంక్షిస్తూ 1104 కాంట్రాక్టు, విద్యుత్ ఉద్యోగులు సోమవారం భారీ బైక్ ర్యాలీ తీశారు. ఎన్నికల సందర్భంగా 1104 యూనియన్ గుర్తు టవర్‌పై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీబీనగర్ సబ్ డివిజన్ పరిధిలోని బొమ్మలరామారం, భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్ సబ్‌స్టేషన్లకు చెందిన 1104 విద్యుత్ ఉద్యోగులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ తీశారు. అంతకుముందు యూనియన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు యాదగిరి సబ్‌స్టేషన్ ఎదుట యూనియన్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం పోరాడుతున్న 1104 యూనియన్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, మురళితో పాటు జేఎల్ఎం, లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సామ్యేల్‌కు ఘన సన్మానం

భువనగిరి రూరల్ : రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా భువనగిరికి వచ్చిన మందుల సామ్యేల్‌ను టీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నందనం పాల సంఘం చైర్మన్ మొలుగు లక్ష్మయ్య, నాయకులు నాగారం అంజయ్య, గోమారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

బీబీనగర్ : ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపీపీ గోలి ప్రణీతాపింగల్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్ (వోడీఎఫ్)పై అధికారులు, ప్రజాప్రతినిధులకు సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. నూరుశాతం పారిశుధ్యం సాధించిన గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు సర్పంచ్‌లు, అధికారులు కృషి చేయాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వమే మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఇస్తున్నందున నిర్మించుకునేందుకు ప్రజలు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో సాంబశివరావు, ఈవోపీఆర్డీ నాగవేణి, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, ఈజీఎస్ ఇన్‌చార్జి ఏపీవో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శంకర్‌నాయక్

బీబీనగర్ : మండలంలోని రామునిగుండ్ల తండాకు చెందిన శంకర్‌నాయక్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో లక్షాన్ని సాధించాలి

భువనగిరి టౌన్ : ఆత్మవిశ్వాసంతో పర్వతారోహణ లక్షాన్ని సాధించాలని రాష్ట్ర మైనార్టీ ఆశ్రమ పాఠశాలల సొసైటీ క్రీడలాధికారి డాక్టర్ సోమేశ్వర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ అన్నారు. భువనగిరి ఖిల్లా వేదికగా సోమవారం మైనార్టీ బాలుర ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల రాక్ క్లైంబింగ్ శిక్షణను వారు ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్‌లో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. 5రోజుల పాటు కొనసాగనున్న శిబిరంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 60మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ప్రిన్సిపాల్ శేఖర్‌బాబు పర్యవేక్షణలో శిక్షణ కొనసాగుతోంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భిక్షపతి, రాజేందర్‌గౌడ్, పీఈటీ నిర్మల, వార్డెన్ చాంద్‌పాష, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణ

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ గడువు మీరిన ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి వి.సత్యవతి కోరారు. జనవరి 2000నుంచి జూలై 2007వరకు గడువుమీరిన ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేసుకోవచ్చునన్నారు. అదే విధంగా కొత్తగా ఎంప్లాయిమెంట్ కార్డుల కోసం భువనగిరి బైపాస్ రోడ్డు సమీపంలోగల ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 28-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ ఆగస్టు25 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ14, టమాట44, చిక్కుడు36, క్యాప్సికం26, గోకరకాయ20, మిర్చి (లావు)28, మిర్చి (సన్న) 26, క్యారెట్38, క్యాబేజీ10, బిన్నీస్34, బెండకాయ20, దొండకాయ18, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ24, బీరకాయ20, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపారక14, వంకాయ26.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

అక్టోబర్2 వరకు జిల్లాలో వంద ఓడీఎఫ్ గ్రామాలు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్


పాల్గొన్న అధికారులు

- హరితహారం లక్ష్యాలను అధిగమించాలి
- ప్రజావాణి పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు
- రూబన్ మిషన్‌కు చౌటుప్పల్ మండలానికి రూ.15 కోట్లు మంజూరు
- జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ అనితారామచంద్రన్

ఆంధ్రజ్యోతి- యాదాద్రి : అక్టోబర్2 మహాత్మాగాంధీ జయంతి వరకు జిల్లాలో వంద గ్రామాలను బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి నిర్వహించిన అనంతరం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు తమ లక్ష్యాలను పూర్తి చేయాలని, నెలవారీగా శాఖాపరంగా సమీక్షలు జరిపి వెనుకబడిన శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిశాఖలో అధికారులు పట్టుదలగా పని చేసి అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో నిలపాలని కోరారు. హరితహారంపై ప్రతివారం సమీక్ష నిర్వహించినప్పటికీ పలు శాఖల్లో పురోగతి కనిపించకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, కొంతమంది అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని సూచించారు. జిల్లాలోని చౌటుప్పల్ మండలం రూబన్ మిషన్ కింద ఎంపికైందని, ఈ మండలానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరీ చేసిందన్నారు. ఈ నిధులతో విద్య, వైద్యంతో పాటు అసంపూర్తి పనులను పూర్తి చేయాలని, కొత్త పథకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజావాణిలో అధికారులకు 46ఆర్జీలు అందాయి. సమావేశంలో జేసీ రవినాయక్, డీఆర్వో మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భువనగిరిలో టీ- మాస్ ఆవిర్భావ సభ

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీ-మాస్) జిల్లా ఆవిర్భావ సభను మంగళవారం భువనగిరిలో నిర్వహిస్తున్నట్టు టీ -మాస్ ఫోరం నాయకుడు సిర్పంగి స్వామి తెలిపారు. స్థానిక ఏఆర్‌గార్డెన్‌లో ఉదయం 11.30గంటలకు నిర్వహించే సభకు ఫోరం రాష్ట్ర నాయకుడు గద్దర్, విమలక్క, ఆర్.కృష్ణయ్య, తమ్మినేని వీరభద్రం, పాశం యాదగిరి, ప్రొఫెసర్ తిరుమలి హాజరవుతున్నట్లు తెలిపారు.

నేడు జానపద జాతర

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : జిల్లా కేంద్రంలో మంగళవారం జానపద కళా జాతర నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అనితా రామచంద్రన్ తెలిపారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద కళా బృందాలు, సాంస్కృతిక సారథి అన్ని జిల్లా కేంద్రాల్లో జానపద జాతరలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో జానపద జాతరను నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. జిల్లాలోని జానపద కళాకారులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి సాయంత్రం 5గంటలకు టీటీడీ కల్యాణ మండపంలో 8కళారూపాలను ప్రదర్శిస్తారని తెలిపారు.


ధర్నాలో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

కేజీబీవీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

భువనగిరి కలెక్టరేట్ : కేజీబీవీ టీచర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎ కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కేజీ బీవీలో పనిచేస్తున్న ఉద్యోగులకు పదో పీఆర్సీ ఆధారంగా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు హెల్త్‌కార్డులు జా రీ చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సైదులు, ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, యూటీఎఫ్ నాయకురాలు అరుణమ్మ పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడిగా గణేష్‌నాయక్

భువనగిరి టౌన్ : (లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భువనగిరి నియోజకవర్గానికి చెందిన ధారావత్ గణేష్‌నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు వడ్త్య దాస్‌రాం నాయక్ సమక్షంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. లంబాడీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియమితులైన గణేష్‌ను పలువురు గిరిజన నాయకులు అభినందించారు.


సత్యనారాయణను సన్మానిస్తున్న ట్రస్మా ప్రతినిధులు

ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

- 'ట్రస్మా' రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ

భూదాన్‌పోచంపల్లి : గ్రామీణ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని 'ట్రస్మా' రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సింగనబోయిన సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల చైర్మన్ ఎస్.సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైనందుకు గాను సంఘం మండల యూనియన్ నాయకులు సోమవారం ఆయన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల కమిటీ అధ్యక్షుడు నోముల బస్వారెడ్డి, ప్రతినిధులు చెర్కు పాండు, ఎస్.లక్ష్మీనారాయణ, కె.దామోదర్‌రెడ్డి, వంగూరి పాండు, భాస్కరాచారి, లాలయ్య, సంజయ్‌కుమార్, స్కూల్ హెచ్‌ఎం భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణమూర్తి

ఎర్రర్ ఫ్రీ విలేజ్‌గా ఇక్కుర్తి

మోటకొండూర్ : మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఎలాంటి రెవెన్యూ సమస్యలు లేని ఎర్రర్ ఫ్రీ గ్రామంగా తహసీల్దార్ కృష్ణమూర్తి ప్రకటించారు. సోమవారం ఇక్కుర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ ఆదేశానుసారం ప్రతీ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ రికార్డుల్లో ఎలాంటి తప్పుఒప్పులకు తావు లేకుండా గ్రామం నిలిచినందున గ్రామాన్ని ఎర్రర్ ఫ్రీ విలేజ్‌గా ప్రకటించామన్నారు. ఈ సందర్భంగా 11 ఫౌతీ దరఖాస్తులను పరిశీలించామన్నారు. కాస్రా ప్రకారం 500 సర్వే నంబర్లలో గ్రామంలో మొత్తం 2,240 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, గ్రామసర్పంచ్ గవ్వల లత, వీఆర్వో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సామ్యేల్

భువనగిరి రూరల్ : ప్రజా సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామ్యేల్ అన్నారు. స్థానిక రహదారి బంగ్లాలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలనలో ముఖ్యంగా రైతులకు నిరంతర విద్యుత్, గిట్టుబాటు ధరతో పాటు ఎలాంటి కొరత లేకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆంధ్రా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆదరణకు నోచని కుల వృత్తిదారులను తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి అక్కున చేర్చుకుందన్నారు. 38వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నల్లగొండ, ఖమ్మం, పాల్వంచ, జగిత్యాలలో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని 87గోదాములలో రూ.3కోట్ల18లక్షలతో షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డి.పంతులునాయక్, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.పరమేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, రాచమళ్ల రమేష్, ఫతే మహ్మద్, లాయక్ అహ్మద్, నాయకులు మొలుగు లక్ష్మయ్య, జనగాం పాండు, కంచెనపల్లి నర్సింగ్‌రావు, మందడి జితేందర్‌రెడ్డి, పుట్ట వీరేశం, ఎన్.మహేందర్‌రెడ్డి, బర్రె సుదర్శన్ పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మందుల సామ్యేల్

నాటిన మొక్కలను సంరక్షించాలి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామ్యేల్ పిలుపునిచ్చారు. భువనగిరిలోని నూతన మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం ఆయన మొక్కలు నాటారు. మొక్కలు మానవుని మనుగడకు దోహదపడుతాయని గుర్తించి అందరూ విధిగా మొక్కలు నాటి ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డి.పంతులునాయక్, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.పరమేశ్వర్‌రెడ్డి, మార్కెట్ సెక్రటరీ వేణుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏఎస్.నారాయణ

- పద్మశ్రీ డాక్టర్ ఏఎస్.నారాయణ

సంస్థాన్‌నారాయణపురం : మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ డాక్టర్ ఏఎస్.నారాయణ కోరారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సౌజన్యంతో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థాన్‌నారాయణపురంలో నిర్వహించిన కుట్టు శిక్షణ కేంద్రంలో ఉచితంగా శిక్షణ పొందిన 150మంది మహిళలకు సోమవారం సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏఎస్.నారాయణ మాట్లాడుతూ తాను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తినేనని, తన తల్లి కష్టపడి పని చేసి పట్టుదలతో తనను చదివించడంతో ఉన్నత స్థాయికి ఎదగానని తెలిపారు. ఫ్లోరోసిస్ సమస్య తీవ్రంగా ఉన్న గ్రామంలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిఫ్లోరినేషన్ ఫిల్టర్లు ఇచ్చామని, వాన నీటి ట్యాంకులు నిర్మించామని తెలిపారు. పలుమార్లు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వామి రామానంద తీర్థ సహకారంతో కుట్లు, అల్లికలు, కంప్యూటర్ కోర్సుల్లో మహిళలకు, నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌టీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ఎం.కిశోర్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయిలక్ష్మి, ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, ఎంపీడీవో సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, ఎంపీటీసీ వడ్డేపల్లి గోపమ్మ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, ఏపీఎం యాదయ్య, ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరు జిల్లావాసులకు చోటు

భువనగిరి టౌన్ : ట్రస్మా రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన ఇద్దరు కరస్పాండెంట్లకు చోటు లభించింది. ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ త్రినితి హైస్కూల్ కరస్పాండెంట్ కె.వెంకటబాలకృష్ణారావు, సహాయ కార్యదర్శిగా పోచంపల్లి సరస్వతీ విద్యాలయం కరస్పాండెంట్ సింగనబోయిన సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి సోమవారం నియామకపత్రం అందించారు. ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాఘవ సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మెరుగు మధు వారిని అభినందించారు.

ఆటలేక..!



● **వ్యాయామ ఉపాధ్యాయులు కరువు**

(కలెక్టరేట్, సూర్యాపేట)

పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు, సరైన మైదానాలు, సామగ్రి లేక విద్యార్థులకు క్రీడలకు దూరమవుతున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 1277 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 1002 ప్రభుత్వ పాఠశాలల్లో 223 ఉన్నత, 84 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలు 275 ఉన్నాయి. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలి. కాగా, జిల్లాలో కేవలం 118 పీఈటీ పోస్టులు ఉన్నాయి. అందులో 98 పీఈటీ, 20 పీడీ పోస్టులు. వీటిలో పీఈటీలు 12, ఒక పీడీ పోస్టు ఖాళీగా ఉంది. 189 పాఠశాలలకు పీఈటీలు లేరు. దీంతో జిల్లాలో చాలా పాఠశాలల్లో కొంత మంది పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

అట కెక్కిన క్రీడా శిక్షణ

విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలంటే సరైన వసతులు ఉండాలి. కానీ పలు పాఠశాలల్లో మైదానాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, సామగ్రి లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించడం లేదు. పాఠ్యాంశాలు బోధించేందుకు ఉపాధ్యాయులు లేని చోట విద్యావాలంటీర్లను నియమిస్తున్నట్టే వ్యాయామ ఉపాధ్యాయులను సైతం నియమిస్తే పరిస్థితిలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది.

ప్రతిపాదనలు అమలయ్యేనా...

పాఠశాలల్లో వ్యాయామ విద్యను పాఠ్యాంశంగా చేయనుండడంతో పీరియడ్స్ తగ్గనున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవో 74 ప్రకారం వారానికి ఆరు వ్యాయామ క్లాసులు నిర్వహించేవారు. ప్రస్తుత ప్రభుత్వం దాన్ని మూడు పీరియడ్లకు కుదించింది. కొత్తగా వ్యాయామ విద్యను ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దాని ప్రకారం జిల్లాలో 84 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటికి కూడా వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాల్సి ఉంది. వ్యాయామ విద్యను ఐదు అంశాలుగా విభజించి ప్రతి విద్యార్థి కనీసం 15 రకాల ఆటల్లో శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అందులో ముఖ్యంగా యోగ, మాస్‌డ్రిల్, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, తదితర ఆటలు ఉన్నాయి. ఇవి అమలు కావాలంటే పూర్తి స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు, మైదానాలు, సామగ్రి అవసరం. ప్రతి 220 మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో పీడీ పోస్టు, 250 మంది విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టు కోసం గత ఏడాది జీవో జారీ అయినా నేటికీ అది అమలుకు నోచుకోలేదు.



చిన్న వర్షానికే చెరువును తలపిస్తున్న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం

పూర్తి స్థాయిలో లేని వ్యాయామ ఉపాధ్యాయులు

సరైన క్రీడామైదానాలు, సామగ్రి కరువు

నిధులు విడుదల చేయని ప్రభుత్వం

క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు చదువుపై శ్రద్ధ పెంచేందుకు ఆటపాటలతో కూడిన బోధన ఉండాలని ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు, విద్యావేత్తలు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. దీంతో విద్యార్థులు వ్యాయామ విద్యకు దూరమవుతున్నారు. ఆటస్థలాలు, సామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులను సమకూర్చలేని దుస్థితి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు క్రీడా నైపుణ్యమున్నా పైస్థాయి పోటీలకు వెళ్లలేకపోతున్నారు. అంతేగాక విద్యార్థుల్లో శారీరక ఎదుగుదల తగ్గి ఉబకాయులుగా తయారవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం వ్యాయామ విద్యను ప్రాథమిక స్థాయి నుంచే ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించడమేగాక, పీఈటీల పోస్టులను పీడీలుగా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పింది. అది ఎంతవరకు అమలవుతుందో వేచి చూడాల్సిందే.

● **156 పాఠశాలలకు 60మందే పీఈటీలు**

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ పాఠశాల స్థాయిలోనే సరైన వసతులు, సదుపాయాలు లేక క్రీడా విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలో 156 ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో సగానికి సగం పాఠశాలలకు ఆట స్థలాలే లేవు. మైదానాలు ఉన్న పాఠశాలల్లో కూడ వాటి అభివృద్ధికి నిధులు లేక ఆటలు ఆడేందుకు అనుకూలంగా లేకుండా పోతున్నాయి. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం విశాలంగా ఉన్నప్పటికీ చిన్నపాటి వర్షానికి పట్టణంలోని వరద నీరు మైదానాన్ని ముంచెత్తుతోంది. పాఠశాలల్లో మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రిని అందజేసి ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ అమలులోకి తెచ్చిన పైకా పథకం ప్రస్తుతం రద్దయింది. దాని స్థానంలో ఖేలో ఇండియా వచ్చినా ఈ పథకం కింద జిల్లాకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. జిల్లాలో ఇండోర్ క్రీడలను ప్రోత్సహించేందుకు భువనగిరిలో మాత్రమే స్టేడియం ఉండగా, ఆలేరు, చౌటుప్పల్ ఇండోర్ స్టేడియాలు నిర్మాణ దశలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. మోత్కూరు, రామన్నపేట, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు, స్టేడియాలు అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. జిల్లాలో మొత్తం 156 ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా కేవలం 60 మంది మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 80 వ్యాయమ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కాగా, 20 ఖాళీగా ఉన్నాయి. 94 పాఠశాలలకు వ్యాయామ ఉపాధ్యాయులు లేదు. ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుంచి ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన వాటికి పీఈటీ పోస్టు మంజూరు చేయలేదు.

● **క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు**

(నల్లగొండ స్పోర్ట్స్)

మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులు ఎందరో ఉన్నా వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 544 ఉన్నత పాఠశాలలు, 190 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 312 మంది పీఈటీలు, 69 మంది పీడీలు పని చేస్తున్నారు. ఇంకా 100 వ్యాయామ ఉపాధ్యాయులు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో క్రీడా స్థలాలున్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయులు లేక ఆటలకు నోచుకోవడం లేదు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలు 11, జాతీయ స్థాయి పోటీలు 3 నిర్వహించారు. ఇప్పటి వరకు సుమారు 80 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా క్రీడలకు సరైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. కొన్ని క్రీడా సంఘాలు నామమాత్రంగా ఆటలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. డీఎస్‌ఏకు సరిపడా నిధులు లేకపోవడంతో క్రీడాభివృద్ధి నామ మాత్రంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ ఖేల్ అభియాన్ పథకం కింద జిల్లాలో మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను తయారు చేయాల్సి ఉన్నా నిధులు సరిపడా లేక డీఎస్ఏ ముందుకు వెళ్లలేకపోతోంది. ప్రతి విద్యార్థి నుంచి రూ.10 వసూలు చేసి క్రీడా విషయాలకు ఖర్చు చేయాలని ఆదేశాలున్నా అది అమలు కావడం లేదు.



నల్లగొండ ఇండోర్ స్టేడియం

క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి



ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి. సరైన నిధులు కేటాయించి వసతులు కల్పించాలి. పలు పాఠశాలల్లో ఆట స్థలాలు, పీఈటీల నియామకం తదితర సమస్యలను పరిష్కరించాలి. స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రభుత్వం నిర్వహించిన క్యాలెండర్ ప్రకారమే నిర్వహిస్తున్నాం. ఈ పోటీల్లో ఇప్పటి వరకు 80 మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొన్నారు. వారికి ప్రోత్సాహం అవసరం.

- ఎం.నాగిరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

పాఠ్యాంశంగా చేర్చాలి



తమిళనాడు, కేరళ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా వ్యాయామ విద్యను పాఠ్యాంశాల్లో చేర్చాలి. ధ్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలంటే ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలి. స్టేడియాల కొరత లేకుండా చూడాలి.

- కుంభం నర్సిరెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్షుడు

పోస్టులు భర్తీ చేయాలి



పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ప్రస్తుతానికి విద్యావాలంటీర్లతో భర్తీ చేయాలి. పాఠశాలలకు క్రీడా సామాగ్రిని అందించాలి. వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు క్రీడలు లేక శారీరక ఎదుగుదల తగ్గుతోంది. వ్యాయామ విద్య పీరియడ్స్‌ను తగ్గించకూడదు. ప్రభుత్వం గత ఏడాది జారీ చేసిన జీవోను అమలు చేయాలి.

- జి.వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు

మైదానాల వసతి కల్పించాలి



విద్యార్థులు ఆటలు ఆడుకునే విధంగా అన్ని పాఠశాలలకు మైదాన, ఇతర వసతి కల్పించాలి. ఎన్జీ కళాశాల మైదానంలో విద్యార్థులకు కబడ్డీ వంటి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నా పాఠశాలల్లో ఆ ఆటలు కరువయ్యాయి. పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు వెళ్లి పతకాలు సాధించినా ప్రోత్సాహం ఉండటం లేదు.

- బి.గిరిబాబు, పీఈటీ

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.00 (అడుగులు)
(115.31 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 324 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 471 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 783.30 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 640 అడుగులు
ఇన్‌ఫ్లో : 2600 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 300 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 4.99 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 1582 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

సాంకేతికమక

- సాఫ్ట్‌వేర్ లేదు.. నెట్ కనెక్షన్లు లేవు..
- అలంకార ప్రాయంగా క్షేత్రస్థాయి సిబ్బంది ట్యాబ్‌లు
- నెరవేరని అన్‌లైన్ సమాచార లక్ష్యం
- రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ శాఖలకు ట్యాబ్‌ల పంపిణీ
- రెవెన్యూ శాఖకు సాఫ్ట్‌వేరే లేదు..
- వైద్య ఆరోగ్య శాఖలో ప్రాక్టీసుకే పరిమితం
- సమగ్ర రైతు సర్వే మాత్రమే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి, నల్లగొండ)

సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకూ విస్తరించినప్పటికీని ప్రభుత్వ పథకాలు మాత్రం ఇంకా పాత మూస ధోరణిలోనే ప్రజలకు అందే పరిస్థితి ఉంది. ప్రధానంగా వ్యవసాయ శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బందికి ల్యాప్‌ట్యాబ్‌లు ఇచ్చినప్పటికీ అవి చాలాచోట్ల ఉపయోగం లేని పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన శాఖల్లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, వినూత్న పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో వివరాలను నమోదు చేసి, పారదర్శకత పాటించాలని నిర్ణయించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖలో రైతులకు సంబంధించిన సమగ్ర వివరాలు గ్రామాల వారీగా నమోదు, కల్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాల నమోదు, వ్యవసాయ శాఖలో పంటల సాగు వివరాలు, సస్యరక్షణ చర్యలతో పాటు సమగ్ర రైతు సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయడానికి వ్యవసాయ విస్తరణ అధికారులకు, వైద్య ఆరోగ్య శాఖలో గ్రామీణ కుటుంబ సంక్షేమం, వైద్య సేవలు, రోగనిరోధక టీకాలతో పాటు కేసీఆర్ కిట్స్ పథకంలో గర్భిణుల వివరాలు, మందులు, పౌష్టికాహార పంపిణీ వివరాలు నమోదు చేయడానికి ఆరోగ్య ఉప కేంద్రాల స్థాయిలో పనిచేసే ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అయితే వీటి వినియోగంపై సరైన సాంకేతిక సదుపాయాలు, శిక్షణ అందని కారణంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది వద్ద నిరుపయోగంగా ఉండగా.. వ్యవసాయ శాఖలో ఏఈవోలు మాత్రం సమగ్ర రైతు సర్వే నివేదికలను వీటి ద్వారా ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నారు.

సాఫ్ట్‌వేరే లేని రెవెన్యూ శాఖ ట్యాబ్‌లు

రెవెన్యూ శాఖకు సంబంధించిన సమగ్ర వివరాల ఆన్‌లైన్ చేయడమే కాకుండా.. గ్రామస్థాయిలోనే పూర్తి వివరాలు అందుబాటులో ఉంచడానికి గ్రామ రెవెన్యూ అధికారులకు రాష్ట్రవ్యాప్తంగా ట్యాబ్‌లను అందజేశారు. వీటిలో గ్రామ రెవెన్యూ పటం, సర్వే నెంబర్లు, రైతువారీగా భూముల వివరాలు, ప్రభుత్వ, అసైన్డ్ భూములు, పంటల సాగు వివరాలతో పాటు రెవెన్యూ శాఖ ద్వారా ఎంపిక చేస్తున్న కల్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలనేది లక్ష్యం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి వాటిని ట్యాబ్‌లల్లో నమోదు చేసి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్ చేయడానికి ఈ విధానం తీసుకువచ్చారు. దీనిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 మండలాల్లోని 173 రెవెన్యూ క్లస్టర్లలో పనిచేస్తున్న వీఆర్వోలకు, నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లోని 330 మంది వీఆర్వోలకు ట్యాబ్‌లను అందజేశారు. వీటిని వినియోగించే విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిచారు. అయితే వీఆర్వోలకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను వినియోగించడానికి రెవెన్యూ అంశాలకు ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఈ ట్యాబ్‌లలో ఇన్‌స్టాల్ చేయలేదు. అదే విధంగా ఈ ట్యాబ్‌లు పనిచేయడానికి అవసరమైన సిమ్‌కార్డులను, నెట్ కనెక్షన్లను మంజూరు చేయలేదు. దీంతో ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేయడానికి వీఆర్వోలు సంసిద్ధంగా ఉన్నప్పటికీ సాంకేతిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో ఉపయోగించలేక పోతున్నామని వీఆర్వోలు అంటున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం అందజేసిన సాఫ్ట్‌వేర్ లేని ట్యాబ్‌తో గ్రామ రెవెన్యూ అధికారి

సమగ్ర రైతు సర్వే నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

భూమి వివరాలు, పంటల సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు సమగ్ర రైతు సర్వే అంశాలను పొందుపర్చడానికి ప్రభుత్వం వ్యవసాయ శాఖలోని విస్తరణ అధికారులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 55మంది ఏఈవో పోస్టులు ఉండగా.. పూర్తిస్థాయిలో ట్యాబ్‌లు అందజేశారు. నల్లగొండ జిల్లాలో 112 మంది ఏఈవోలకు అందజేశారు. అయితే ఈ ట్యాబ్‌లకు మా భూమి- మా పంట ప్రత్యేక యాప్ ఇన్‌స్టాలేషన్ చేయడంతో ప్రస్తుతానికి సమగ్ర రైతు సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ట్యాబ్‌ల వినియోగానికి ప్రభుత్వం సిమ్ కార్డులు కాని, నెట్ కనెక్షన్లు మంజూరు చేయకపోవడంతో వ్యవసాయ విస్తరణ అధికారులే తమ సొంత ఖర్చుతో ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ట్యాబ్‌లలో వివరాలు నమోదు చేస్తున్నారు.

నెట్ సదుపాయం లేని వైద్య ఆరోగ్య శాఖ ట్యాబ్‌లు

ప్రభుత్వ వైద్యం, కుటుంబ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో వైద్య, ఆరోగ్య శాఖ పనితీరును, పథకాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడానికి ఆరోగ్య ఉప కేంద్రాల స్థాయిలోని ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబ్‌లను అందజేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 142 ఆరోగ్య ఉప కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరి చొప్పున 284 మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తుండగా.. వాటిలో మొదటి ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌లు అందజేశారు. జిల్లాలో 142 మందికి గాను 122 ట్యాబ్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేశారు. ఇక నల్లగొండ జిల్లాలో బాలస్వస్థ కార్యక్రమంలో పనిచేసే 14 మంది ఏఎన్‌ఎంలకు మాత్రమే ట్యాబ్‌లను అందజేశారు. వీటిని ఉపయోగించడానికి అనిమోల్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఏఎన్‌ఎంలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నిర్వహించింది. ఈ ట్యాబ్‌లలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం, గర్భిణులు, వారికి వైద్య పరీక్షలు, కేసీఆర్ కిట్స్, తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితి, గ్రామ స్థాయిలో చేపడుతున్న వైద్య సేవలు, రోగులకు అందజేసిన మందుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం తమ వద్ద గల ట్యాబ్‌లకు సిమ్‌కార్డులు, నెట్ కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో ఆరోగ్య కార్యకర్తలు తమ వద్ద గల ట్యాబ్‌లతో సేకరించిన సమాచారంతో ప్రాక్టీస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. గ్రామాల్లో సేకరించిన సమాచారం ప్రభుత్వ లక్ష్యం మేరకు అన్‌లైన్‌లో అందుబాటులో తీసుకురావడానికి సదుపాయాలు అందుబాటులో లేవని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంటున్నారు.

యాదాద్రిలో రామలింగేశ్వరుడికి విశేష పూజలు

యాదాద్రి టౌన్ : హరిహర క్షేత్రంగా పేరుగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం కొండపైన కొలువుదీరిన పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి విశేష పూజలు కొనసాగాయి. వేకువజామున శివాలయంలో పరమేశ్వరుడికి ఆస్థాన పరంగా నిత్యపూజలు నిర్వహించారు. ఉప ఆలయంలో చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి, బిల్వపత్రాలతో అర్చనలు జరిపారు. గణపతి, కుమారస్వామి, పార్వతి అమ్మవారికి స్మార్త సంప్రదాయ పద్ధతిలో పూజలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముక్కంటిని కొలుస్తూ భక్తులు అష్టోత్తర పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభువులు, బాలాలయ కవచమూర్తులకు నిత్యారాధనలు నిర్వహించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులను అభిషేకించి తులసి దళాలతో అర్చించారు. అనంతరం సుదర్శన హోమం చేసి నిత్య కల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. ఆలయ వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతపూజలు సంప్రదాయరీతిలో జరిగాయి.



నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

నిత్య ఆదాయం రూ.7.52లక్షలు

స్వామికి సోమవారం భక్తుల నుంచి రూ.7,52,730 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.60,310, ప్రత్యేక దర్శనాల ద్వారా 1,04,600, వ్రతపూజల ద్వారా 50,000, కల్యాణకట్ట ద్వారా 24,000, గదుల విచారణ శాఖ ద్వారా 50,150, ప్రసాదాల విక్రయం ద్వారా 3,43,920, శాశ్వతపూజల ద్వారా రూ.12,616 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



బాలాలయంలో స్వామి నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పూజారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆంధ్రజ్యోతి

9 చౌటుప్పల్

andhrajyothisnpur
@gmail.com

యాదాద్రి భువనగిరి ● మంగళవారం 29 ఆగస్టు 2017

ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలించిన టీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట: మండలంలోని పలు చోట్ల అధ్వానంగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాల్వను సోమవారం నీటి పారుదల శాఖ డీఈ శ్రీధర్‌రావు, ఏఈ చంద్రశేఖరలతో కలిసి టీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. మండలంలోని వెల్లంకి రామన్నపేట, కొమ్మాయిగూడెం గ్రామాల్లో పూడికపోయిన కాల్వలను పరిశీలించారు. ఈ విషయమై సత్వరమే కాల్వ మరమ్మతులు చేపట్టి చెరువులకు నీటి విడుదల చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల రాజీరెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, కక్కిరేణి విజయ్‌కుమార్, గుత్త నర్సిరెడ్డి, బత్తుల కృష్ణ, రామిని రమేష్, ఎండి. నాసర్, కాంగ్రెస్ నాయకులు ఎం. బషీర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలపై చర్య తీసుకోవాలని ఆర్డీవోకు వినతి

చౌటుప్పల్ టౌన్: మండలంలోని తాళ్ల సింగారం గ్రామంలోని కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారని ఆర్డీవోకు వివరించారు. ఈ సమస్యపై పీసీబీ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటేష్, మల్లేష్, సైదులు, ప్రవీణ్‌కుమార్, నరేష్ గౌడ్, దిలీప్ తదితరులు ఉన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని కోతులాపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం గ్రాస్థులు డీఆర్‌వోకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కె.లింగయ్య, వార్డు సభ్యులు పి. శంకరయ్య, ఇద్దయ్య, యాదయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

చౌటుప్పల్ టౌన్: ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకొని పరిసరాల పరిశుభ్రతను పాటించాలని చౌటుప్పల్ సీఐ నవీన్ కుమార్ కోరారు. సోమవారం 'ఆరు బయట మల విసర్జన మానుకుందాం-ఇంటిలోనే మరుగుదొడ్లను నిర్మాణం చేసుకుందాం' అన్న ప్రచారంతో సామాజిక కార్యకర్త తాళ్ల యాదగిరి గౌడ్ రూపొందించిన ప్రచార కరపత్రాలను సీఐ నవీన్‌కుమార్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తాళ్లయాదగిరి గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

చౌటుప్పల్ టౌన్: శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్‌లో సోమవారం శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ వర్కర్స్‌యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బోయ రామచందర్ మాట్లాడుతూ వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌ను అకస్మాత్తుగా మూసి వేయడంతో కార్మికులు వీధిన పడ్డారని, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు చీకూరి రమేష్ కుమార్, ప్రతినిధులు లక్ష్మి, బోయ లింగస్వామి, పద్మ, సలీమాబేగం, శశికళ, బోయయాదయ్య, అంతటి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపాక పద్మశాలి సంఘం ఎన్నిక

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గజం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా గజం అయోధ్య, కార్యదర్శిగా చెరుపల్లి రాములు, సహాయ కార్యదర్శిగా గంజి కృష్ణయ్య, కోశాధికారిగా అయిటిపాముల శంకర్, కార్యవర్గ సభ్యులుగా గజం మారయ్య, బావండ్ల అంజయ్య, కొలను వెంకటేశం, చెరుపల్లి మల్లయ్య, వర్కాల వెంకటేశం, జెల్ల మార్కండేయలు ఎన్నికయ్యారు.

ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ సార సరస్వతీబాలయ్య గౌడ్, జడ్పీటీసీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అంకం సాయి, ఎం.నరేష్, వినోద్, కందాడి భూపాల్‌రెడ్డి, గుండు మధు, అందకం మురళి, అంకం యాదగిరి, తంతరపల్లి వెంకటేష్, గుణిగంటి మల్లేష్‌గౌడ్, చేరాల నర్సింహ, వంగూరి పెంటయ్య, తంగెల్ల దశరథ, నక్క శ్రీనివాస్‌గౌడ్, చేరాల సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

రామన్నపేట: గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు, ఎంపీటీసీ సభ్యులు కన్నెకంటి వెంకటేశ్వర చారి కోరారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో రూ. 18లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 60వేల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు సర్పంచ్ కూనూరు రాములమ్మతో కలిసి శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ్యక్రమంలో వార్డు సభ్యులు జితేందర్, ప్రభాకర చారి, కూనూరు రవి కుమార్, ఎం.పద్మారెడ్డి, మామిళ్ల కుమార్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫారం నిర్మాణం చేపట్టకూడదని...

● దుబ్బాక గ్రామసభలో ఘర్షణ



దుబ్బాకలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

రామన్నపేట: కోళ్ల ఫారం నిర్మాణం చేపట్టకూడదని మండలంలోని దుబ్బాక గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామ సభలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దుబ్బాక గ్రామ సమీపంలో సుమారు రూ. 20కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పౌల్ట్రీ ఫాం నిర్మాణం చేపట్టకూడదని ఆ గ్రామస్థులు కొన్నిరోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కలెక్టర్‌కు, సంబంధిత శాఖ అధికారులకు మెమోరాండం సమర్పించారు. ప్రజల ఫిర్యాదు మేరకు కలెక్టర్ మండల సభ నిర్వహించి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల పై విచారణ నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో జానకిరెడ్డి, ఈవో ఆర్‌డీ శ్రీరాములు గ్రామ సభ నిర్వహించి ఫిర్యాదు దారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ మేరకు ఒకరికొకరు విమర్శించుకోవడంతో ఘర్షణ వాతావరణం నెల కొంది. అధికారులు, కొంత మంది గ్రామ పెద్దలు పౌల్ట్రీ ఫాం యాజమాన్యంతో కుమ్మక్కైనిర్మాణం చేపడుతు న్నారని ప్రజలు ఆరోపించారు. పౌల్ట్రీ ఫాం ఏర్పాటు వల్ల దోమలు, దుర్వాసనలతో అనేక వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉన్నందున నిర్మాణం చేపట్టకూడదని ప్రజలు డిమాండ్ చేశారు. పౌల్ట్రీ ఫారం నిర్మాణం వెంటనే నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ అనుమతులతోనే పౌల్ట్రీ ఫారంను ఏర్పాటు చేస్తున్నామని కొంత మంది చెప్పడంతో ఇరువర్గాల నడుమ ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో సభను ఎంపీడీవో అర్ధాంతరంగా ముగించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇట్టే వనజా ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మేకల భద్రమ్మ, నీల దయాకర్, నూల సిద్దప్ప, నూల పరమేశ్వర్, శ్రీను, జనాబ్‌రెడ్డి, శంకరయ్య, లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే పీఏసీఎస్ లక్ష్యం: డీసీవో



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మిప్రసన్న

వలిగొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ముఖ్య ఉద్దేశ్యం రైతు శ్రేయస్సేనని జిల్లా సహకార అధికారిణి డాక్టర్ లక్ష్మి ప్రసన్న స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో సంఘ ఆవరణలో సంఘం సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడుతూ స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించినట్లయ్యితే తిరిగి రుణాలను ఇచ్చే విధంగా ఉంటుందని, అప్పుడే సంఘం అభివృద్ధి దశలో ప్రయాణిస్తుందన్నారు. పీఏసీఎస్ ప్రభుత్వ సంస్థ కాదని స్వయం ప్రతిపతిగల సంఘాలని, రైతులే వాటి అభ్యున్నత్తికి తోడ్పడాలన్నారు. ఎరువులు, విత్తనాలు రైతుకు కొనుగోలు చేసి వరిధాన్యాన్ని తిరిగి సంఘ క్షేత్రానికే విక్రయించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని వివరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సుర్కంటి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సహకార యూనియన్ లెక్చరర్ వెంకటేశ్వర్‌రావు, బ్యాంక్ మేనేజర్ ఎండి. షరీఫ్, ఉపాధ్యక్షుడు బూడిద జానకమ్మ, డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీనివాస్, డైరెక్టర్‌లు జూకంటి నర్సింహ, ముత్యాలు, దేశపా క సాలయ్య, కిష్టయ్య, రామచంద్రం, పూలమ్మ, పాశం సత్తిరెడ్డి, వెంకటయ్య, వీరారెడ్డి, సీఈవో సత్యనారాయణ, ముత్యాలు, అమరేందర్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు

కృషి చేయాలి: సీపీఎం

సంస్థాన్‌నారాయణపురం: అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మండల కార్యదర్శి గుంటోజు శ్రీనివాస చారిలు కోరారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరులో అమరులైన రామ కృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సమస్య పరిష్కారం కోసం జరిగిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న విష్ణువర్దన్, బాలస్వామి, రామకృష్ణలను అప్పటి ప్రభుత్వం పోలీస్ బలగాలతో కాల్చి చంపించిందని తెలిపారు. రైతాంగ సమస్యలు, విద్యుత్‌సమస్యల పరిష్కారం కోసం అసువులు బాసిన ఆ వీరుల త్యాగం మరువలేనిదని, వారి ఆశయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పొట్ట నగేష్, దొంతగోని పెద్దులు, చింతకాయల నర్సింహ, చెర్కుపల్లి నర్సింహ, ఎడ్ల సత్తయ్య, దౌల జంగయ్య, మేకల వెంకటయ్య, దోడ వినోద్‌రెడ్డి, కడ్తాల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

'రైతు సమితిల ఏర్పాటులో రాజకీయ కుట్ర'



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నగోని అంజయ్య గౌడ్

చౌటుప్పల్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేయతలపెట్టిన రైతు సమితిల ఏర్పాటులో రాజకీయ కుట్ర ఉందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నగోని అంజయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్వోలను రైతు సమితిలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం సమంజసం కాదని, దీంతో రెవెన్యూ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులను బ్లాక్ మేయిల్ చేసేందుకే సీఎం ఈ కొత్త వ్యవస్థను తెస్తున్నారని, నామినేటెడ్ పద్ధతుల్లో తెస్తున్న ఈ వ్యవస్థతో గ్రామాల్లోని రైతుల్లో నిత్యం తగాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, భూములపై ప్రభుత్వం పెత్తనం చెలాయించేందుకే ఈ వ్యవస్థను ప్రవేశ పెడుతుందని విమర్శించారు. రైతులకు ఇబ్బంది చేసే రైతు సమితిల వ్యవస్థ ఏర్పాటును తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రైతు ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ. హన్నుబాయి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి ఎర్రగోని లింగస్వామి యాదవ్, నాయకులు కొండూరు వెంకన్న, జి.గంగాధర్ గౌడ్, ఎ.చలమంద రాజు, టి.రవి, టి.బాబు, పోలోజు శ్రీధర్‌బాబు, సతీష్ వినయ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం మండలాల వినియోగదారులు ఈనెల 27 నుంచి 28 వరకు బుకింగ్ చేసుకున్న వారికి మంగళవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - లై

శ్రీనివాస - అర్జున్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : వీఐపీ-2

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః


ప్రభుత్వ కార్యాలయాల్లో నామమాత్రమే

సామాన్యులకు అర్థమయ్యే భాషలో ఉత్తర ప్రత్యుత్తరాలు రికార్డుల నిర్వహణ జరపాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు అందుకు తిలోదకాలు ఇచ్చేస్తున్నాయి. కలెక్టరేట్ సహా అన్ని జిల్లాస్థాయి కార్యాలయాలు ఆంగ్లభాషలోనే కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. జిల్లాస్థాయిలో తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలంటూ గతంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను అటకెక్కించారు. చివరికి తీసుకున్న దరఖాస్తులకు ఇచ్చే రశీదులు కూడా పరాయి భాషలోనే ఇస్తున్నారు. కాగా, ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆన్‌లైన్ పాత్ర పెరిగిపోతుండడంతో తెలుగు భాషకు క్రమేపీ ప్రాధాన్యం తగ్గుతుందని అధికారులు అంటున్నారు.

భువనగిరి మునిసిపల్‌లో కాస్త నయం

నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే భువనగిరి మునిసిపల్ కార్యాలయం మాతృభాష అమలులో ఇతర ప్రభుత్వ కార్యాలయాలతో పోలిస్తే కాస్త ముందంజలో ఉంది. అంతర్గత విభాగాలతో పాటు జిల్లా స్థాయి కార్యాలయాల వరకు తెలుగు భాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశ ఎజెండా, వివిధ సందర్భాల్లో జారీ చేసే నోటీసులు కూడా తెలుగులోనే ఉంటాయి. పలు రికార్డులను మాతృభాషలోనే నిర్వహిస్తున్నారు. ప్రజలకు చేరువ య్యేందుకే మునిసిపల్ వ్యవహారాలు తెలుగులోనే జరిపేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి చెబుతున్నారు.


ఆంగ్లంలో బోర్డులు ఏర్పాటు చేసిన నల్లగొండలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు



నేడు తెలుగు భాషా దినోత్సవం

- **మాతృభాషకు ఆదరణ ఎంత..?**
- **భాషకు అమ్మకు తేడా లేదు**
- **అమ్మ ఇచ్చిన జన్మకు మాటనిచ్చి హుందాతనాన్ని నేర్పేదే భాష**
- **ప్రతి నాగరిక జాతికి మాతృభాష ఉంది**
- **తెలుగులో మాటలతో చక్కదనమంటున్న తెలుగుపండితులు**
- **ఉమ్మడిజిల్లాలో పదిలో తెలుగు తప్పిన విద్యార్థులు 616**

భావాన్ని స్పష్టంగా చెప్పేందుకు మాతృభాషకు మించినది లేదని భాషవాదుల వాదన. మరి తెలుగు భాషకు లభిస్తున్న ఆదరణ ఎంత ? సామాజిక జీవితంలో తన జాతి భాష ముఖ్యమైందని, వ్యక్తులు తమ భావాలను వ్యక్తీకరించే సాధనమే స్వభాష అంటున్నారు. మానవ జీవ పరిణామక్రమంలో జరిగిన అనేకానేక సంఘటనల్లో భాష ఒక విప్లవమని, బహుముఖంగా విస్తరించే విజ్ఞానానికి వాహికగా, మానవ సంబంధాలను పెంచి, మానవతను నేర్పుతుందంటున్నారు. ఉద్యోగ, ఉపాధి దృష్ట్యా ఆంగ్ల భాషపై ఆసక్తి చూపినా.. మాతృభాష సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించడం తగదంటున్నారు. ప్రతి తెలుగువాడు చక్కని తెలుగు మాట్లాడ గల సామర్థ్యం పెంచుకోవాలని, చక్కని తెలుగు రాయగలగాలని, అదే మాతృభాషకు అందరూ అర్పించే అక్షరాంజలి అంటున్నారు.

దేశ భాషలందు తెలుగు లెస్స

ప్రపంచ భాషలందు ఏ భాషకులేనన్ని అక్షరాలు మన తెలుగు భాషకు ఉండడం తెలుగుజాతికి ఎంతో గర్వకారణమని, అందుకే శ్రీకృష్ణ దేవరాయలు తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతూ "దేశభాష లందు తెలుగు లెస్స" అన్నారు. కానీ, నేడు పరభాష మోజులో నాగరిక సమాజం నుంచి తెలుగుభాషకు లభిస్తున్న ఆదరణ ఎంత..? పాలకులు చూపిస్తున్న శ్రద్ధ ఎంత..? అని అడిగితే ఆ ప్రశ్నకు లభిస్తున్న జవాబు ప్రశ్నార్థకమే. నేడు చదువుకున్న తల్లిదండ్రులు మాతృ భాష చదువులకు తిలోదకాలిచ్చి తమ పిల్లలకు ఇంగ్లీషు చదువులకోసం వెంపర్లాటడం బాధను కలిగిస్తోందని విద్యావేత్తలు చెబుతున్నారు. తాను కూర్చున చెట్టుకొమ్మను నరుక్కోవటం అంటే ఇదేనేమోఅంటున్నారు.. ఇప్పటికైనా పాలకుల మాతృభాషకు ప్రాధాన్యమిస్తూ, మాతృభాష పరిరక్షణకు కృషిచేయాలని కోరుతున్నారు.

'పది'లో తెలుగు తప్పిన విద్యార్థులు 616

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు 45,274మంది విద్యార్థులు హాజరు కాగా, 37,318 మంది ఉతీర్ణత సాధించారు. 7.956మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇదిలా ఉంటే నల్లగొండ జిల్లాలో 21,184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 1,450 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. వారిలో తెలుగు సబ్జెక్టులో 52మంది ఫెయిలైనట్లు సమాచారం. యాదాద్రి జిల్లాలో 10,228 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,948మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. తెలుగు సబ్జెక్టులో 274మంది విద్యార్థులు తప్పినట్లు అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 13,862 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, తెలుగు సబ్జెక్టులో 390 మంది విద్యార్థులు ఫెయిలైనట్లు అధికారులు తెలిపారు. కాగా, మొత్తంగా 616మంది విద్యార్థులు తెలుగులో ఉతీర్ణత సాధించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా, స్వాతంత్ర్యం వచ్చి 60ఏళ్ల దాటినా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తెలుగులో ఉండాలన్న జీవోలు రాకపోవటంపై తెలుగుపండితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాతృభాషను అర్థం చేసుకున్నట్లుగా పరభాషలో పదాలను అర్థం చేసుకోవడం కష్టమని ఈ నేపథ్యంలో తడబాటుకు గురికావాల్సి వస్తుందని వారంటున్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు మాతృభాషలో ఉంటేనే సామాన్యుడు సైతం అర్థం చేసుకుంటాడని, ఇప్పటికైనా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు భాష పరిరక్షణకు తెలుగులోనే జీవోలను విడుదల చేయాలని, ఆంగ్ల మాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగులో అప్లికేషన్ నింపినప్పుడే ఉద్యోగం ఇస్తామనే నిబంధన తేవాలని వారు ప్రభుత్వానికి సూస్తున్నారు. అప్పుడే తెలుగుభాష పది కాలాలపాటు నిలుస్తుందని వారంటున్నారు.

ప్రోత్సహిస్తున్న భువన భారతి

భువనగిరికి చెందిన భువన భారతి సంస్థ మాతృభాష పరిరక్షణకు తనవంతు కృషి చేస్తోంది. ఏటా తెలుగు పద్యాల పోటీ, అచ్చతెలుగులోనే వక్తృత్వ పోటీలు నిర్వహిస్తూ.. బహుమతులను అందజేస్తోంది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపిన తెలుగు మీడియం విద్యార్థులకు, తెలుగు సబ్జెక్ట్‌లో అధిక మార్కులు సాధించిన ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను సత్కరిస్తూ.. ప్రోత్సాహకాలను అందిస్తుంది. మాతృభాషపై మమకారంతోనే తమవంతు సేవ చేస్తున్నట్లు భువన భారతి అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నర్సింహారెడ్డి, మెరుగు సదానందం పేర్కొన్నారు.

తెలుగును అభివృద్ధి చేసే దిశగా సాగాలి

ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే 30భాషల జాబితాలో తెలుగు ఒకటి. వేల సంవత్సరాల తెలుగు వారి చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టిన తెలుగు భాష కాలానుగుణంగా ఎన్నో మార్పులకు తట్టుకుని నిలబడగలిగింది. దీనికి మూడు ప్రాంతాల మాండలికాల్లో ఒకటైన మన తెలంగాణ రాష్ట్ర భాషకు కూడా ప్రాధాన్యం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పరిపాలన వ్యవహారాల్లో ఇంకా ఆంగ్లం కొనసాగడం ఇబ్బందికరం. తెలంగాణ మాండలిక భాష తెలుగు అయినప్పటికీ ఆచార వ్యవహారాల్లో ఆ భాషకు అంత ప్రాధాన్యం కనిపించడంలేదు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చి తెలంగాణ భాష, సంస్కృతి, మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి తెలంగాణ భాష అభివృద్ధికి పూనుకోవాలి. "జయ జయహే తెలంగాణ జనని జయకేతనం, ముక్కోటి గొంతుకలు ఒక్కటైన తరుణం.. తరతరాల చరిత గల తల్లీ నీరాజనం.. 31 జిల్లాల నీ పిల్లలు ప్రణమిల్లిన శుభ తరుణం" అంటూ చెవులు రింగుమనేలాగా ప్రార్థనా గీతంగా మోగుతుంది. తెలుగు భాష రోజురోజుకు మరుగునపడిపోతుంది. వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు పుట్టిన రోజున తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి పంతులును స్మరించకుండా ఉండలేం. ప్రభుత్వాలు మారినా.. పాలనా వ్యవహారాల్లో తెలుగు భాష అభివృద్ధికి నోచుకోవటంలేదు. ఇకపోతే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు తెలుగును మాట్లాడలేని పరిస్థితి. కనీసం పద్యాలు అప్పజెప్పలేని స్థితిలో ఉన్నారు. రాష్ట్రంలో తెలుగు అమలు విషయంలో కేవలం కాగితాలకే పరిమితమైంది. అధికారులు ప్రత్యుత్తరాలను ఆంగ్లంలో రాయడం మూలంగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రతి జీవో తెలుగులో కాకుండా ఆంగ్లంలో రావడం వల్ల కిందిస్థాయి అధికారులు ఆంగ్లంలోనే ప్రతి సమాధానాలను రూపు దిద్దుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగు అమలుకు ప్రత్యేకంగా శాఖ లేకపోవడం ఇబ్బంది ఏర్పడింది. గత నాలుగేళ్లుగా నల్లగొండ జిల్లాతో కూడా తెలుగు భాషకు సంబంధించిన కమిటీ కూడా లేదు. జిల్లాలో తెలుగు భాష అభివృద్ధికి ప్రత్యేక సభ్యులను నియమించి చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

> **"అమ్మభాష అక్కరకురానిది... పరాయి భాష పసందుగా" ఉంటుందనే భావన అందరిలో క్రమేపీ విస్తృతమవుతోంది. ఇందుకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ మాతృభాష ఔన్నత్యాన్ని కించపరచడం బాధాకరం. పెరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్లభాష ప్రాముఖ్యం క్రమేపీ పెరుగుతుంది. ఇందుకు మన ప్రభుత్వాలు కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నాయి. మాతృభాషను అమలు చేస్తామంటున్న పాలకులే చట్ట సభల సాక్షిగా పరాయి భాషలో చర్చలు జరపటం, దస్త్రాలను ఆంగ్ల భాషలోనే నిర్వహిస్తుండడం ఆనవాయితీగా మారింది. ఇదే తరహా విధానం క్షేత్రస్థాయిలోని కార్యాలయాలలో కూడా నెలకొంది. మాతృభాష పరిరక్షణ కమిటీలు ఉత్సవ మూర్తులుగా మారగా సమావేశాలు నామమాత్రమయ్యాయి. ఇక పాఠశాల వ్యవస్థలో మాతృభాషలో బోధన జరిపే పాఠశాలలన్నీ క్రమేపీ మూత పడుతుండడం... ఆంగ్లభాష మోజుతో ఆంగ్ల మాధ్యమాల పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇంగ్లీష్‌లో మాట్లాడరాక, చదవరాక, రాయరాక చివరికి ఉపాధ్యాయులకు చెప్పే పాఠ్యాంశాలు అర్థం కాక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అయినా మాతృభాషలో బోధనతోనే అవగాహన సామర్థ్యం పెరుగుతుందనే నిజాన్ని గుర్తించకపోతుండడం తల్లి దండ్రుల విచిత్ర వైఖరిని తెలియజేస్తుంది.**
>
> *● నల్లగొండ కల్చరల్/భువనగిరిటౌన్/ కోదాడ*

తెలుగులో మాట్లాడుతుంటే..



ప్రపంచంలో ఏ భాషకు లేని గొప్పతనం తెలుగుభాషకు ఉంది. తెలుగులో మాట్లాడుతుంటే వినడానికి ఇంపుగా, రాయడానికి అందంగా ఉంటుంది. తల్లిదండ్రులు పరభాష మోజులో తమ పిల్లలను తెలుగులో చదవించడానికి ఇష్టపడడం లేదు ఇది బాధకరం. ఈ క్రమంలో ప్రభుత్వాలు తెలుగుభాషలో జీవోలను విడుదల చేయడమే కాక, తెలుగులో చదివితేనే ఉద్యోగం అనే నిబంధన తప్పనిసరి చేసి తెలుగుభాషను కాపాడాల్సిన అవసరం ఉంది.

- ముడుంబై లక్ష్మణాచార్యులు, తెలుగు అధ్యాపకుడు, కోదాడ

తెలుగు భాషకు ఆదరణ లేదు




ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి న తర్వాత అధికార భాష తెలుగుకు ఆదరణ లేదు. తెలుగు అధికార భాషా సంఘాన్ని ఏర్పా టు చేసి భాషాభివృద్ధికి, పరిరక్షణకు చొరవ తీసు కోవాలి. ప్రభుత్వం జారీ చేస్తున్న ఉత్తర్వులు ఆం గ్లంలో కాకుండా తెలు గులోనే జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

- పున్న అంజయ్య, తెలుగు భాష పరిరక్షణా సమితి జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ


తెలుగులో నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం

అమ్మభాషపై అభిమానం



రామన్నపేట : ఎన్ని చదువులు చదివిన, ఎన్ని భాషలు అభ్యసించిన సమగ్ర మానసిక వికాసం కలగడానికి, మనస్సులోని భావాలను వ్యక్తి కరించడానికి రాసానుభూతిని పొంద డానికి మాతృభాషను మించింది మరోటి లేదని రామన్నపేటకు చెందిన ప్రముఖ బాల సాహితివేత్త పెండం జగదీశ్వర్ అన్నారు. గత 23ఏళ్లుగా బాల సాహిత్యంపై ఆయన ఎంతోకృషి చేస్తున్నారు. రెండు తెలుగు భాషల్లోను గుర్తింపు పొందిన ఆయన బాలల కథ రచయిత. ఆయన వృత్తి రిత్యా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ప్రవృత్తి రిత్యా బాల సాహిత్యకారుడు కావడం మూలంగా తెలుగు భాషకు ఆయన విశేషంగా సేవలు అందిస్తున్నారు. ఆంగ్ల మాధ్యమం రోజుల్లో తెలుగు భాష నిరాధారణకు గురవుతున్న ప్రస్తుత తరుణంలో "అలతి అలతి" పదాలతో తెలుగుభాషలోని జాతియాలు, పద బండాలు, సామెతలు, నుడికారాలతో కథలను రాస్తూ బాలబాలికలకు తెలుగు భాష సాహిత్యంపై ఆకర్షితులను చేస్తున్నాడు.

కథా సంపుటాలెన్నో...

ఆనంద వృక్షం, పసిడి మొగ్గలు, ఉపాయం, గజ్జెల దెయ్యం, బాలల కథలు మొదలైన కథ సంపుటాలను ప్రచు రించాడు. జగదీశ్వర్ కృషిని గుర్తించిన ప్రభుత్వం తెలుగు పాఠ్యాంశాల రూప కల్పనలో అవకాశం కల్పించింది. మహారాష్ట్రలో విద్యాభ్యాసం చేస్తున్న తెలుగు పిల్లలకు తెలుగుభాష సొగసును, తెలంగాణ మాండలిక మాధుర్యాన్ని అధ్యయనం చేసినందుకు గాను ప్రభుత్వం జగదీశ్వర్ రాసిన కథలను పాఠ్యాం శాలుగా ప్రవేశపెట్టింది. తెలుగు భాషలో పిల్లల కోసం సాహిత్యం ఏమీ లేదని గుర్తించిన జగదీశ్వర్ గత రెండు సంవత్సరాల క్రితం బడి పిల్లగాళ్ల కథలు అనే జానపద కథసంకలాన్ని వెలువరించారు. ఇది తెలంగాణ మాండలికంలో వచ్చిన తొలి గ్రంథంగా పలువురి ప్రశంసలు అందుకుంది. ఇటీవలే పూర్తి హాస్య కథలతో "గమ్మతి గమ్మతి" కథలు అనే పుస్తకాన్ని ప్రచురించారు. వీటి ద్వారా తెలుగు భాషలోని మాండలిక సొగస్సును కూడ పిల్లలకు ఎంతో ఉపయోగపడేలా చేశారు.

భాషాపరమైన ప్రగతికి కృషి

వృత్తి పరంగా జగదీశ్వర్ పిల్లల్లో భాషపరమైన ప్రగతి సాధించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారంలో ఉన్న వందలాది కథలను ఆయన సేకరించి.. తెలుగు జానపద కథలు, విడ్డురాల బుడ్డోడు, ముగ్గురు అవి వేకులు మొదలగు కథా సంకలాలను ముద్రించారు. నూతన అక్షరాసులకు తెలుగు నేర్పడంకోసం స్టేట్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చదువుకుందాం వాచకంతోపాటు పలు పుస్తకాలు రూపొం దించారు. సాహితి అకాడమీ నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా, భారతీయ భాష సంస్థలు నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. జగదీశ్వర్ కృషికి గుర్తింపుగా ఆయనకు అనేక పురస్కారాలు లభించాయి. వాటిలో బాల సాహితరత్న పురస్కారం, వాసాల నర్సయ్య, బాల సాహిత్య పురస్కారం, బాల గోకులం సాహితి పురస్కారం, జాతీయ సాహిత్య పరిషత్‌యువ పురస్కారం, డాక్టర్ వెలగ వెంకప్పయ్య స్మారక పురస్కారం ప్రధానమైనవి. మాతృభాష కోసం, బాల సాహిత్యం కోసం నిరంతరం తపనపడే జగదీశ్వర్‌కు మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, కొణిజేటి రోశయ్య, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కెవి రమణాచారి, సాహితివేత్తలు సి.నారాయణరెడ్డి, సుద్దాల అశోక్ తేజ, అక్కిరాజు రామపతిరావు, డాక్టర్‌పత్తిపాక మోహన్ సత్కరించారు.


జగదీశ్వర్‌ను సన్మానిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు(ఫైల్)

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

1) 4	7) 3	13) 4	19) 4	27) 5	35) 1
2) 5	8) 2	14) 1	20) 2	28) 1	36) 2
3) 1	9) 3	15) 5	21) 5	29) 5	37) 1
4) 1	10) 5	16) 1	22) 1	30) 2	38) 3
5) 5	11) 5	17) 5	23) 1	31) 1	39) 3
6) 3	12) 2	18) 4	24) 1	32) 2	40) 1
			25) 5	33) 2	
			26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కుగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
